19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

బుధవారం 19 నవంబరు 2025 పేజీలు 8

# లోకేష్ ఆధ్వర్యంలో విద్యా విధానం అభివృద్ధి





**ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి**

**హాజరు శాతం పెంచేందుకే ఉచిత సైకిళ్ల పంపిణీ**

**ముప్పవరం హైస్కూలు విద్యార్థులకు ఉచితంగా 110 సైకిళ్ల పంపిణీ**

**అద్దంకి నియోజకవర్గంలో 5,100 మందికి సైకిళ్ల అందజేత**

**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

పంగులూరు, మేజర్‌న్యూస్: ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి నియోజక వర్గంలోని జే.పంగలూరు మండ లం, ముప్పవరం గ్రామంలోని పీఎస్ఎన్సీసీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 110 మంది విద్యార్థులకు ఇటలీకి చెందిన ఐ.ఎస్.పీ, ఆసిస్ట్ అనే స్వచ్ఛంద సంస్థల సహకారంతో మంగళవారం మంత్రి గొట్టిపాటి ఉచితంగా సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార మాట్లాడుతూ.. విద్యాశాఖ మంత్రి లోకేష్ తీసుకొచ్చిన సంస్కరణలతో ఆంధ్రప్రదేశ్ విద్యా విధానం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో, రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 16,300కు పైగా టీచర్ పోస్టులను డిఎస్సీ ద్వారా కూటమి ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు. పాఠశాలకు దూరం కాకుండా, డ్రాపౌట్ల సంఖ్య తగ్గించేందుకు సీఎస్ఆర్ నిధుల సహాయంతో ఉన్నత

మిగతా 8లో



# జాతీయ స్థాయిలో ప్రకాశించిన 'ప్రకాశం'

**వాటర్ షెడ్ పనుల్లో ఉత్తమ పనితీరు**

**జాతీయ స్థాయిలో రెండో స్థానం**

**కేంద్ర జలశక్తిశాఖ మంత్రి పాటిల్ చేతులమీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వాన నీటిని ఒడిసిపట్టడంలో జిల్లా యంత్రాంగం చేసిన కృషి ఫలించింది. అడుగంటిన భూగర్భ నీటి మట్టాన్ని తిరిగి ఆశవాహస్థితికి తీసుకురావ డంలో సఫలీకృతమైంది. ఏకంగా కేంద్ర ప్రభుత్వమే మెచ్చి ప్రశంసా పత్రం ఇచ్చి శభాష్ అంటూ వెన్నుతట్టి అభినందించింది. ఔను... వాటర్ షెడ్ పనుల్లో భాగంగా ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో చేపట్టిన నీటి సంరక్షణ పనులకు కేంద్ర జలశక్తి శాఖ మురిసిపోయింది. జిల్లా యంత్రాంగం చేసిన కృషికి గుర్తింపుగా 'రెండో జాతీయ ఉత్తమ నీటి పురస్కారం' అవార్డును ప్రకటించింది. మంగళవారం

మిగతా 8లో

# లక్షద్వీప్‌లో గృహ, పట్టణ పథకాలపై మాగుంట చర్చలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా మంగళవారం గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంట్ కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసు లురెడ్డి మంగళవారం కేంద్ర పాలిత ప్రాంతమైన లక్షద్వీప్‌లో కమిటీ సభ్యులతో కలసి గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాలకు సంబంధించిన పలు కేంద్ర పథకాల అమలుపై అధికారులతో సమీక్షా సమా వేశం నిర్వహించారు. కేంద్ర పాలిత ప్రాంత లక్షద్వీప్ ప్రభుత్వం, రాష్ట్ర గృహ-పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆర్థికశాఖ మంత్రిత్వ, కవరట్టి స్మార్ట్ సిటీ, హడ్కో, యన్.బి. సి.సి, కెనర బ్యాంకు, తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ చర్చలలో ప్రతినిధులు కోరిన సదుపాయాలు, చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తాననికి మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు.

# సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు**



ఒంగోలు, మేజర్ న్యూస్ : డిజిటల్ అరెస్టు పేరిట సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఒక ప్రకటనలో కోరారు. ఇటీవలి కాలంలో ఆన్‌లైన్ మోసాలు జరుగుతున్నా యని, ఫ్రాడ్ కాల్ స్కామ్‌ల ద్వారా సైబర్ మోసగాళ్ళు అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. నేరగాళ్లు ముందుగా ఆన్లైన్ ద్వారా మీ ఫోన్ నెంబరు, ఆధార్, బ్యాంక్ అకౌంట్ వివరాలు వంటి వ్యక్తిగత సమాచారాన్ని వివిధ మార్గాల ద్వారా సేకరించి, మీ పేరు, చిరు నామా, ఆధార్ నెంబర్‌తో మీ పిల్లలు, భర్త, కుటుంబ సభ్యులు తప్పు చేసి మా ఆధీనంలో ఉన్నారని లేదా మీ పాత అకౌంట్ లోన్స్‌లో మోసం జరిగిందని, బ్లూ ఫిల్మ్స్ చూస్తున్నారని, మీ పేరుతో ఉన్న సిమ్ కార్డుతో మరొక వ్యక్తి నేరాలు చేశారని, సిబిఐ, ఈడి, కస్టమ్, ఏసీబీ అధికారుల్లా వాయిస్, వీడియో కాల్ చేసి అసలు అధికారుల్లా ప్రవర్తిస్తూ మీతో మాట్లాడుతారు. ఎవరూ లోకల్ పోలీసులను సంప్రదించకుండా మిమ్మల్ని అరెస్ట్ చేయరని, అలా మీకు తెలియని వాళ్ళ నుంచి అనుమానాస్పదంగా వీడియో కాల్స్ వస్తే కాల్ లిఫ్ట్ చేయకపోవడమే ఉత్తమమని, ఏదైనా అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# వంగవీటి రంగా రాజకీయ జీవితం ఆదర్శం

**ప్రజా సేవలు చిరస్మరణీయం, ఆశయాలు కొనసాగిస్తాం**

**రంగా విగ్రహ ఏర్పాటు భూమి పూజలో గొట్టిపాటి లక్ష్మీ**



8 లో...

# విద్యార్థులు తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొనాలి: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యం మెరుగుపడా లంటే తప్పనిసరిగా క్రీడలు నిర్వహిస్తూ, తరగతి గదులలో సమానత్వం కలిగి ఉండేలా విద్యార్థుల కు అవగాహనా కల్పించాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. మానసిక ఆరోగ్యంపై జిల్లాస్థాయి కమిటీ సమా వేశం మంగళవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో జరిగింది. విద్యార్థుల్లో సమానత్వం, ఐక్యతపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. భవి ష్యత్తు సమాజ నిర్మాణం తరగతి గదులలోనే ప్రారంభ మవుతుందనే విషయాలను అధికా రులు గుర్తించాలన్నారు. విద్యార్థులను చిన్నచూపు చూడరాదన్నారు. భేదాభి ప్రాయాలకు తావులే కుండా ప్రతి విద్యార్థితో ఉపాధ్యాయులు చక్కగా ప్రవర్తించాలన్నారు. 6.7 శాతం విద్యాసంస్థల్లోనే ఆత్మహత్యల కేసులు నమోదవుతున్నాయని వివరించారు. రేపటి భావిభారత పౌరులను చక్కగా బాధ్యత అధికారులపై ఉందన్నారు. విద్యార్థుల్లో మానసిక స్థితి మెరుగుపరచాలని, మానసికస్థైర్యాన్ని వృత్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ జుబేర్, పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## బ్రిటిష్ నియంతత్వాన్ని ఎండగట్టిన గ్రంథాలయ ఉద్యమం

నిజాంపట్నం, మేజర్ న్యూస్: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా 5వ రోజైన మంగళవారం నిజాంపట్నం గ్రంథాలయ శాఖ నందు గ్రంథాలయ అధికారిని నాళం విజయలక్ష్మి వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ నియంత పోకడలను,పాలనను గ్రంథాలయ ఉద్యమం ద్వారా ప్రజలలో చైతన్యం నింపి బ్రిటిష్ నియంత పాలనను ఎండగట్టే గ్రంథాలయ స్ఫూర్తి దేశ చరిత్రలో అందరికీ ఆదర్శమని ఆమె వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్ మరియు కబడీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ అభివృద్ధి మెంబర్స్ షేక్ తాజుద్దీన్, కొల్లిపర శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## ముప్పలనేని శేషగిరిరావుకు నివాళి

బాపట్ల, మేజర్‌న్యూస్: విద్యా ప్రధాత స్వర్గీయ ముప్పలనేని శేషగిరిరావు 6వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన స్మృతి వనం వద్ద తనయుడు ముప్పలనేని శ్రీనివాసరావు,కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు. ఈ సందర్భంగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు మాట్లాడుతూ ముప్పలనేని శ్రీనివాసరావు అయన కొడుకుగా పుట్టడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఎంతో మంది విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిన వ్యక్తి స్వర్గీయ ముప్పలనేని శేషగిరిరావు అని అన్నారు. అనంతరం టిడిపి పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు, బాపట్ల ఎడ్యుకే షన్ సొసైటీ యాజమాన్యం, ఆయన అభిమానులు పాల్గొని నివాళులర్పించారు.



## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని కొల్లూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రజని అన్నారు. మంగళవారం సిడిపిఓ లక్ష్మీదేవి ఆదేశాల మేరకు సూపర్వైజర్ రజని హైస్కూల్లోని విద్యార్థులకు మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలు వాటి బానిసత్వం వల్ల ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు భవిష్యత్తుపై కలిగే ప్రభావం మొదలైన అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రజని మాట్లాడుతూ గంజాయి,ఇతర మత్తు పదార్థాలు సమాజంపై తీవ్రమైన దుష్ప్రభావం చూపుతున్నాయన్నారు. మత్తు పదార్థాలు కలిగియున్న, వాటిని విక్రయిస్తున్న లేదా వినియోగిస్తున్న వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా టోల్ ఫ్రీ నెంబర్లు 1972,112 లకు సమాచారం ఇవ్వాలన్నారు. వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆదిలక్ష్మి, నీరజ,అపర్ణ,అరుణ, సత్యవతి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విశ్వేశ్వరస్వామికి విశేష పూజలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం బోలాయపాలెం గ్రామంలో వేంచేసిన అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారికి కార్తీక మాసం మాస శివరాత్రి పురస్కరించుకొని అర్చకస్వామి పరిమి బ్రహ్మానందశర్మ ఆధ్వర్యంలో స్వామికి విశేష అర్చన కైంకర్యాలు ,రుద్ర హోమం ను నిర్వహించారు. సాయంత్రం లక్ష దీపార్చన , కర్పూర హారతి ఇచ్చారు. గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొన్నారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్



బాపట్ల,మేజర్‌న్యూస్: భారత ప్రభుత్వ సామాజిక న్యాయ మరియు సాధికారిత మంత్రిత్వ శాఖ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ఉత్తర్వుల మేరకు బాపట్ల జిల్లా దివ్యాంగ, ట్రాన్స్ జెండర్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ డిపార్టుమెంట్ వారి ఆధ్వర్యంలో "నషా ముక్త్ భారత్ అభియాన్ "ఐదు సంవత్సరాలు నిండిన సందర్భంగా జాతీయ స్థాయిలో నిర్వహించబడుతున్న "ఈ-ప్లెడ్జ్" కార్యక్రమంలో భాగంగా స్థానిక బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల నందు సమావేశం నిర్వహించబడింది. విద్యార్థులంతా మత్తు పానీయాలకు దూరంగా ఉండి విద్య మీదనే తమ దృష్టిని కేంద్రీకరించి జీవితంలో ఉన్నత శిఖరాన్ని అధిరోహించాలని సి. హెచ్.సువార్త -అసిస్టెంట్ డైరెక్టర్ దివ్యాంగ,ట్రాన్స్ జెండర్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ డిపార్ట్మెంట్ ఆకాంక్షించారు. ఎక్సైజ్ సూపరింటెండెంటు బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. జిల్లా సైన్స్ అధికారి ఎండి సాధిక్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే విలువలు,క్రమశిక్షణ తో కూడిన జీవితాన్ని అవలంభిస్తూ మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండాలని కోరారు. బాపట్ల రూరల్ సీఐ కే శ్రీనివాసరావు తమ ప్రసంగంలో మత్తు పదార్థాలు సేవించే వారికి చట్టపరంగా తీసుకొనే చర్యల గురించి తెలియజేశారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ డి. నిరంజన్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులంతా చక్కటి క్రమశిక్షణతో మెలిగి జీవితంలో ఉన్నత శిఖరాన్ని అధిరోహించి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ట్రైనర్ మరియు సైకాలజిస్ట్ పీ. అన్వేష్ మాట్లాడుతూ ఇంద్రియ నిగ్రహం మీద పట్టు సాధించడం ద్వారా మత్తు నుండి దూరంగా ఉండవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం ప్రతినిధులు దుర్గాప్రసాద్ , సురేష్ పాల్గొన్నారు .బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రమాదేవి ,వెదుళ్ళపల్లి ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ .ఎస్. రజియా పాల్గొన్నారు.

## విద్యార్థులకు టెక్నికల్ ఎడ్యుకేషన్ అత్యవసరం



అద్దంకి, మేజర్‌న్యూస్: 58వ జాతీ య గ్రంథాలయ వారోత్సవాల సందర్భం గా ఐదవ రోజు మంగళవారం అద్దంకి గ్రంథాలయంలో వ్యాసరచన, చిత్రలే ఖనం పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ప్రకాశం ప్రభుత్వ బాలుర హైస్కూల్ విద్యార్థులు పాల్గొనగా.. వ్యాసరచన అంశం.. "నేటి సమాజం గ్రంథాలయాల ఆవశ్యకత" మీద వ్యాసరచన పోటీ మరియు చిత్రలేఖనం రెండు నిర్వహించడమైనది. ముఖ్య అతిథిగా విచ్చేసిన హోమియో వైద్యులు డాక్టర్ కావూరి రఘుచంద్ మాట్లాడుతూ మాతృభాష ఎంత ముఖ్యమో విద్యార్థులు ఎదుగుదలకు జాతీయ భాష హిందీ మరియు ఇంగ్లీషు అంత అవసరమని ఈ మూడు భాషల నేర్చుకుంటేనే విద్యార్థులు వారి వారి లక్ష్యాన్ని చేరుకోగలరని అన్నారు. చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల విజేతలకు డాక్టర్ యు దేపాలన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజర్ మన్నం త్రిమూర్తులు, గ్రంథాలయ అధికారి సిహెచ్ వివిల్ వసుంధర దేవి, దివాకర్ దత్తు, రొటేరియన్ మలాది శ్రీనివాసరావు, వెలనాటి రామారావు, తాళ్లూరి బాబురావు, ప్రసాద్, శశిధర్, మొదలగు వారు పాల్గొన్నారు.

## విద్యావనరులను సక్రమంగా వినియోగించుకోవాలి




కర్లపాలెం, మేజర్‌న్యూస్: చదువుతున్న ప్రతి విద్యార్థి తమ ప్రాంత పరిధిలో ఉన్న విద్యా వనరులను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని యువ శాస్త్రవేత్త మొహమ్మద్ ముజరుద్దీన్ బేగ్ అన్నారు. పట్టు పురుగుల పరిశోధనలో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టినందుకు జపాన్ దేశం యువ శాస్త్రవేత్త ప్రధానం చేసినందుకు హైవెండ్ హైస్కూల్ ఆధ్వర్యంలో మొహమ్మద్ ముజరుద్దీన్ బేగ్ ను మంగళవారం హైవెండ్ హైస్కూల్ ఎండి సాయి మహేంద్ర బాబు దుశ్శాలువా పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముజరుద్దీన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయాలతో ఉత్తమ క్రమ శిక్షణతో విద్యను అభ్యసించాలన్నారు. విద్యా ర్థులు ఏ దేశాలలో విద్యను అభ్యసించినప్పటికి మాతృ దేశానికి అవసరమైన నూతన ఆవిష్కరణలను అందించాలన్నా రు. విద్యా రంగంలో పలు కీలక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎండి మోహిద్దీన్ బేగ్, హైవెండ్ హైస్కూల్ ఎండీ సాయి మహేంద్రబాబు,ఛైర్మన్ పెదమల్లు ఉదయచంద్రరావు, ఉపాధ్యాయులు రఫీ,షర్మిల బేగం,రాజ్యలక్ష్మి, షబీనా, ఫరీద,హిమబిందు, జరీనా తదితరులు పాల్గొన్నారు.

## పిఎం కిసాన్ రెండో విడత నిధులు విడుదల




అద్దంకి, మేజర్‌న్యూస్: అన్నదాత సుఖీభవ, పి.యం.కిసాన్ రెండో విడత నిధులు బుధవారం విడుదల చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. వెంపరాల మరియు చక్రాయపాలెం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ మండలంలో 9579 మంది రైతులకు అన్నదాత సుఖీభవ మరియు పి యం కిసాన్ నిధులు 6.67 కోట్లు రైతుల ఖాతాలో జమచేస్తారన్నారు. కడప జిల్లాలో ముఖ్యమంత్రి చేతులమీదుగా రైతుల ఖాతాలలో జమచేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని అన్ని రైతు సేవా కేంద్రాలలో ప్రత్యక్ష ప్రసారం చేయుటకు ఏర్పాటు చేయడమైనదన్నారు. రైతు సోదరులు అందరూ పాల్గొనాలని కోరారు. రేపటి నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తారని రైతులు ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాలలో మాత్రమే అమ్ముకోవాలని సూచించారు. గ్రేడ్ ఏ రకం క్వింటాల్ కి 2389 రూపాయలు, గ్రేడ్ బి రకం 2369 రూపాయలు మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రసన్న, శివాని, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, రాజశేఖర్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## సింగరకొండలో అలరించిన కోలాట ప్రదర్శన

అద్దంకి, మేజర్‌న్యూస్ : అద్దంకి మండలం సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు కోటి దీపోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాట ప్రదర్శన ఎంతగానో అలరించింది. అద్దంకి పట్టణానికి చెందిన ఓం నమశ్శివాయ గ్రూప్ నిర్వహణలో వేముల గ్రామానికి చెందిన మహిళలు కోలాట ప్రదర్శన అద్భుతంగా చేసి అందర్నీ ఆకట్టుకున్నారు. కార్తీకమాసం పురస్కరించుకొని సాయంత్రం జరగబోవు కోటి దీపోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ మదమంచి తిమ్మానాయుడు, పాలక మండల అధ్యక్షులు చుండూరి మురళి సుధాకర్ రావు సభ్యులు నూతి ప్రసాదు, వెంకటరత్నం , బత్తుల చంద్రశేఖర్, సురేష్ బాబు, పాల్గొన్నారు.



## చిన్నగంజాంలో విద్యార్థులకు పోటీలు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా చిన్నగంజాంలోని పాఠశాలల విద్యా ర్థులకు వక్తృత్వం, డ్రాయింగ్, తెలుగు పద్య పోటీలు నిర్వహి ంచారు. ఈ పోటీల్లో పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కార్తీక వనభోజన మహోత్సవం

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం గ్రామంలోని దత్తక్షేత్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బహుళ త్రయోదశి సందర్భంగా మంగళవారం కార్తీక మాస వనభోజనాలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న హిందూ భక్తులు అనంతరం వనభోజనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో గొల్లపూడి సీతారాం, ఇరపని సాంబశివరావు, ప్రత్తి వెంకట సుబ్బారావు, కరణం మురళీకృష్ణ, నున్నా శివప్రసాద్, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



చీమకుర్తి, మేజరన్యూస్: కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి అదేశాల మేరకు మంగళవారం చీమకుర్తి తహాశీల్దార్ కార్యాలయంలో 107-సంతనూతలపాడు(ఎస్సీ), అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోనిచీమకుర్తి, యస్.యన్.పాడు. మద్దిపాడు, నాగులుప్పలపాడు మండల తహాశీల్దార్లు మునిసిపల్ కమీషనర్, చీమకుర్తి, వివిధ పార్టీల రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కె.ఆర్.ఆర్.సి (ఎఫ్ఏసి), ఒంగోలు,కె.మాధురి సమావేశం ను నిర్వహించారు.ఈసమావేశంలో సంతనూతల పాడు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 2002 ఓటర్ లిస్టు లోని పేర్లు మరియు ప్రస్తుతం ఉన్న 2025 ఓటర్ లిస్టు పేర్లులను ప్రతి బూత్ లెవెల్ అధికారి వారి యొక్క బిఎల్వోయాప్‌లో మ్యాపింగ్ చేసి యున్నారు. మ్యాపింగ్ చేసిన వారికి యాడ్ ప్రోగేనీ(వారి కుటుంబ సభ్యులలోని కూతురు మరియు కుమారుడు ను వారి తండ్రి ఓటు కు యాడ్ ప్రోగేనీ) చేయాలి. కుటుంబ సభ్యులలోని వైఫ్‌ను 2002 సంవత్సరము యొక్క ఓటరు లిస్టు లో ఉన్న వారి తండ్రి ఓటు కు యాడ్ ప్రోగేనీ చేస్తున్నారు. బూత్ లెవెల్ అధికారులు ఇప్పటి వరకు యాడ్ ప్రోగేనీను 25.71శాతం వరకు చేశారని ఈఆర్వోగా ఈసమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తిమండల తహాశీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, సంతనూతలపాడు మండల జూనియర్ అసిస్టెంట్ , మద్దిపాడు తహాశీల్దార్ వి. ఆది లక్ష్మి, నాగులుప్పలపాడు తహసీల్దారు కె. ప్రవీణ్ కుమార్, ఎలక్షన్ ఉప తహసీల్దారు, మరియు ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి ప్రతినిధి యం. చలమయ్య, ఏ.శేషయ్య, గొల్లపూడి సుబ్బారావు, వైసీపీ ప్రతినిధి పి.వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు మరియు కె.శేఖర్‌రెడ్డి, జెఎస్పీ ప్రతినిధి యం. సురేష్, పి.రామకృష్ణరెడ్డి పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం దక్కాలంటే కులగణన జరగాల్సిందే



## కలెక్టరేట్ వద్ద సిపిఐ ధర్నా, డిఆర్వోకు వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: సమాజంలో అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం, ఆత్మగౌరవం తగ్గాలంటే జనగణనలో కుల గణన చేపట్టి, ఆయా వర్గాలకు జనాభా ప్రాతిపదికన చట్టసభలలో ప్రాతినిధ్యం వహించేలా రిజర్వేషన్ కల్పించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాలఅజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం, దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను ఖండిస్తూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సిపిఐ ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జంగాల అజయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి 11ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనార్టీ వర్గాలపై దాడులు మితిమీరి పోయాయన్నారు. దేశంలో మతోన్మాత పాలన సాగుతుందన్నారు. సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎం.ఎల్ నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయని, గత స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బీసీలు కోల్పోయారన్నారు. హేతువాద సంఘం రాష్ట్ర నాయకులు బేగ్, రాష్ట్ర నాయకులు రాష్ట్ర నాయకులు లక్ష్మీనారాయణ, బీసీ సంఘాల నాయకులు మస్తాన్రావు మాట్లాడారు. అనంతరం డిఆర్ఓ ఓబులేసుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంతనూతల పాడు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి నల్లూరి మురళి, సిపిఐ నాయకులు ముత్తన అంజయ్య, ఎస్‌డి సలార్, నూనె మోహన్రావు, ఉప్పుటూరి ప్రకాష్‌రావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు 5వ రోజు మంగళవారం స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్టు గ్రంథాలయ పాలకురాలు ఎం. లక్ష్మీనరసమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే వ్యాసరచన బిట్స్ గేమ్ లక్ లాటరీ వాటర్ గ్లాసులు పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంకు పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు, పీఈటి ఎంపీ ప్రసాద్ లక్ష్మణరావు, ఉపాధ్యాయులు ముఖ్యంగా పాల్గొని విద్యార్థులకు గ్రంథాలయం గురించి సందేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఆటల పోటీలు గెలుపొందిన విజేతలకు ఈనెల 20వ తేదీన గ్రంథాలయ ముగింపు రోజు బహుమతులు ఎంపీపీ చేతుల మీదుగా పంపిణీ చేస్తారని మరోసారి గుర్తు చేశారు.

## దావగూడూరు గ్రామంలో 'పొలం పిలుస్తుంది'

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రైతులు శనగలు కావలసిన రైతులు రైతు సేవ అసిస్టెంట్‌ను సంప్రదించాలని మండల వ్యవ సాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని దావ గూడూరు




చిలుకూరుపాడు గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం నుంచి వస్తున్న సబ్సిడీ రాయితీ పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.గ్రామ రైతులు, నాయకులు నాగబాబు పాల్గొన్నారు.



## జనగణనలో కులగణన జరగాలి

### సిపిఐ రాష్ట్ర సమితిసభ్యులు సయ్యద్ యాసిన్ డిమాండ్

కనిగిరి, మేజర్‌న్యూస్: జనగణనలో కుల గణన జరగాలని అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ యాసిన్ డిమాండ్ చేశారు. మంగళవారం కనిగిరిలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు అధ్యక్షతన జరిగిన సామాజిక న్యాయం, ఆత్మగౌరవంలో భాగంగా దళిత, గిరిజన, మైనార్టీ పై జరుగుతున్న దాడులకు నిరసనగా సిపిఐ జాతీయపార్టీ ఇచ్చిన పిలుపుమేరకు కనిగిరి ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారం చేపట్టి 11 ఏళ్లు గడుస్తున్నా దళిత గిరిజన మైనార్టీ వర్గాలపై దాడులు అధికమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏనుబరి రవీంద్రబాబు, సయ్యద్ మౌలాలి, పోతుల ప్రభాకర్,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, సిఎస్పురం మండలం కార్యదర్శి ఎస్ కే వై పెద్ద మస్తాన్, వజ్రాల సుబ్బారావు, గుజ్జల బాల్రెడ్డి, మండల సాయి కార్యదర్శి గులాం హుస్సేన్, కాసిం పీరా, పుట్ట సుబ్బారావు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ఇఫ్రాజ్, సూరిబాబు, పాలపర్తి మస్తాన్రావు, ఎస్కే వై.మౌలాలి, ఎస్.రమేష్ ,బషీరా తదితరులు పాల్గొన్నారు.



## పలు కార్యక్రమాలలో పాల్గొన్న చింతలపూడి

సంతమాగులూరు మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త చింతలపూడి అశోక్‌కుమార్ మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. వెల్లలచెరువుకు చెందిన మేకల నాగిరెడ్డి కుమార్తె వివాహం ఇటీవల జరుగగా వారి ఇంటికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఎర్రం రెడ్డి బ్రహ్మారెడ్డి ఇటీవల మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు అదే గ్రామానికి చెందిన యాకోబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వైసీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు, జడ్పిటిసి అదవి శ్రీనివాసరావు కేసరి చెన్నారెడ్డి బండి వెంకటరెడ్డి హెూటల్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో మండలస్థాయి క్విజ్ పోటీలు



పంగులూరు, మేజర్ న్యూస్: విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు పంగులూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్ష కార్య దర్శులు డాక్టర్ బత్తుల వీర నారాయణ, రాయిని రామా రావు అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 27వ తారీఖున కోటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగింటి వరకు మండల స్థాయి క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనవచ్చు అన్నారు. ప్రతి పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులతో టీం లను పంపించవచ్చు అన్నారు. పూర్తి వివరాలకు పేర్ని వీరనారాయణ 9099980916 సంప్రదించాలని రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, రాయిని రామారావు అన్నారు.

## అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ ప్రారంభోత్సవం జయప్రదం చేయాలి

పంగులూరు, మేజర్‌న్యూస్: అన్నదాత సుఖీభవ రెండవ ఇంస్టాల్మెంట్ లాంచింగ్ ప్రోగ్రాం, సీఎం కిసాన్ యోజన పథకం కింద 21 ఇంస్టాల్మెంట్ అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాలకు రూ.7000 జమచేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి తెలిపారు. పంగులూరు మండలానికి సంబంధించి 7267 మంది రైతులకు 3.63కోట్ల అన్నదాత సుఖీభవ డబ్బులు జమ అవుతాయని, అదేవిధంగా పిఎం కిసాన్ యోజన పథకం కింద 6682 మంది రైతులకు 1.34 కోట్లు జమ అగునని, మొత్తం 4.97 కోట్ల జమ అవుతాయని తెలిపారు. బుధవారం జరుగే ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యక్ష ప్రసారం ప్రోగ్రాంకి ప్రతి రైతు సోదరులు వారి రైతు సేవ కేంద్రం లో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా మండల వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి కోరారు.

## ఎఫ్‌సివి పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన

టంగుటూరు మేజర్‌న్యూస్: స్థానిక పొగాకు బోర్డు నందు మంగళవారం ఒంగోలు పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ ఎస్, రామారావు అధ్యక్షతన పొగాకు రైతులకు ఎఫ్ సి వి పొగాకు పంటలకు ప్రత్యామ్నాయ పంటలు, పంటల మార్పిడి పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 పంట కాలానికి ఎఫ్ సి వి పొగాకు సాగు విస్తీర్ణం కొంత తగ్గించుకొని ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని రైతులకు సూచించారు. కందుకూరు కృషి విజ్ఞాన కేంద్ర వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ జి, ప్రసాద్ బాబు, డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ ఎఫ్ సి వి పొగాకు ఉన్న ప్రత్యామ్నాయ పంటలైన సెనగ, మినుము, పెసర, మొక్కజొన్న పంటలు వాటి వంగడాలు విత్తన శుద్ధి ప్రాముఖ్యత దిగుబడి వివరాలను తెలిపారు. మండల వ్యవసాయ అధికారి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు బ్లాక్ బార్లీ పొగాకు పంట సాగు చేయవద్దని తెలిపారు. వేలం నిర్వహణ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ వచ్చే సంవత్సరం ఎఫ్‌సివి పొగాకు పంట నియంత్రణ తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు పొగాకు బోర్డు పరిధిలోని వివిధ గ్రామాల పొగాకు రైతులు, పొగాకు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## అంగరంగ వైభవంగా దీపోత్సవం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని స్థానిక ఎస్ ఎన్ పి అగ్రహారం వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వత వర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా మహిళా భక్తులు దీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు వివిధ రకాల ఆకారంలో దీపోత్సవం నిర్వహించారు.




## నీలకంఠేశ్వర స్వామికి అన్నాభిషేకం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: కార్తీక మాసం మాసశివ రాత్రి సందర్భంగా మండలంలోని మాధవరం గ్రామంలో శ్రీ గంగా పార్వతిసమేత నీలకంఠేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆలయ పూజారి బెల్లంకొండ శ్రీనివాస్, విఘ్నేశ్వర స్వామికి శ్రీ నందీశ్వర స్వామికి, శ్రీ నీలకంఠే శ్వర స్వామి వారికి పంచామృతములతో అభిషేక కార్యక్ర మం నిర్వహించారు. అనంతరంశ్రీ నీలకంఠేశ్వర స్వామి వారికి అన్నాభిషేకం చేశారు. అనంతర నీలకంటేశ్వర స్వామి వారి అలంకారం చేసి భక్తులకు దర్శన సౌకర్యం కల్పించారు వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో జ్యోతులు వెలిగించారు.

## ప్రతి గ్రామం ఆధ్యాత్మికంగా ఐక్యంగా మారాలి: స్వామి ఆనంద్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: బద్వేల్ తాలుకాలో కార్తీక మాసం సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో మహా రుద్రాభిషేకం నిర్వహించారు. గత 10 రోజుల నుండి 20 గ్రామాలలో మహా రుద్ర పూజలు నిర్వహించడం జరిగినది. గ్రామాల ఐక్యత కోసం నమకం నమకం మానవుల కోసం పశుపక్షాదులు జీవనదుల కోసం రుద్ర పూజలు ఏర్పాటు చేశామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు తెలిపారు. స్వామీజీలకు బుసిరెడ్డి వెంకట్రామిరెడ్డి, విశ్రాంత ఆర్మీ పిట్టికుంట వారు వసతి కల్పించడం భోజన సౌకర్యాలు ఏర్పాటు చేసిన రుద్ర పూజలు నిర్వహించడానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన ప్రజలకు దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే 10 రోజుల నుండి నిరంతరం పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన స్వామి ఆనంద్ వేద పండితులు చంద్రశేఖర్ శర్మ మున్నతివారి శర్మ లకు ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేసిన బియస్ నారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు ప్రజలు దాతలు పాల్గొన్నారు.

# ఇసుక లభ్యతపై సమావేశం నిర్వహించిన కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల



పర్యావరణ అనుమతులు, వాల్టా చట్టం ఆధారంగా ఇసుక రేవులుకు అనుమతించాల్సి ఉందనిబాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించారు.కృష్ణ నది పరివాహక ప్రాంతాలలో ఇసుక లభ్యత ఉందని కలెక్టర్ అన్నారు. కొల్లూరు మండలం జువ్వలపాలెం ఇసుక రేవులో 14.960 హెక్టార్ల ఇసుక లభ్యత ఉందని స్పష్టం చేశారు. ఓలేరు రేవులో ఇసుక తవ్వకాలు జరపడానికి ముందస్తు పరిశీలన చేయాల్సి ఉందన్నారు. నూతనంగా కొల్లూరు మండలంలోని చిలుమూరు, గాజుర్లంక వద్ద మూడు రేవులను గుర్తించామని చెప్పారు. సాంకేతిక నిపుణులు, కమిటీలోని ఆయా శాఖల అధికారులు కలిసి క్షేత్రస్థాయి పరిశీలన తదుపరి అనుమతులు ఇవ్వాల్సి ఉందన్నారు. తాజాగా గుర్తించిన లిచిలుమూరు ఇసుక రేవులో 4.9 హెక్టార్లలో ఇసుక లభ్యత ఉందన్నారులి. లిఅలాగే గాజుర్లంక-ఏ ప్రాంతంలో 4.9 హెక్టార్లు, గాజుర్లంక-బి ప్రాంతంలో 4.9 హెక్టార్లు సిద్ధంగా ఉందన్నారులి. ఆ ప్రాంతాల్లో తవ్వడానికి అధికారికంగా అనుమతులు రావాల్సి ఉందన్నారు. వాల్టా చట్టం ఆధారంగా పర్యావరణ అనుమతులను పరిశీలించాల న్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, జిల్లా గనులు, భూగర్భశాఖ అధికారి బి.రామ చంద్ర, భూగర్భ జల శాఖ ఏడి సురేష్, డి టి ఓ పరంధా మరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, కమిటీలోని ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస ప్రత్యేక పూజలు చేసిన అనగాని




రేపల్లె, మేజర్‌న్యూస్: శ్రీ భ్రమరాంబ సమేత చెన్నమల్లే శ్వర స్వామి ఆలయం నందు మంగళవారం కార్తీక మాస శివరాత్రి సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ పట్టణంలోని ఇసుక పల్లి లో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబా సమేత చెన్న మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో పవిత్ర కార్తీక మాసం మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష దీపోత్సవం లో భాగంగా 350 వత్తుల ను వెలిగించి మహిళా మహిళామతల్లులకు శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరము అమ్మవారిని దర్శించి వేద ఆశీర్వచనము పొంది తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమం ఆలయ కార్య నిర్వహణ అధికారి దీవి వెంకట అప్పలాచార్యులు పంజాబీ వేచనలు పర్యవేక్షణలోఅర్చక స్వాములు కొమ్మూరూ శివరామ ప్రసాద్ కొమ్మూరు పవన్ కుమార్ శర్మ అర్చక బృందము పూజా కార్యక్రమము భక్తులచే చేయించినారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గుర్రం మురహరిరావు, పోటుమెరక గ్రామ సర్పంచ్ కాగితాల హనుమ, తదితరులు పాల్గొన్నారు.

## కాశివిశ్వేశ్వరస్వామికి శివ విశేష పూజలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి గ్రామంలోని శ్రీ దేవాలయ ప్రాంగణంలో వేయించేసియున్న శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం మాస శివరాత్రి సందర్భంగా కర్లపాలెం మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గుంట్రెడ్డి శివ, అనురాధ దంపతులు కాశీ విశ్వేశ్వర స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించారు. అనంతరం గొంట్రెడ్డి శివ అనురాధ దంపతులు 11 కేజీల కర్పూరంతో కార్తీక జ్యోతి వెలిగించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సుమారుగా 1200 మందికి అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో శివాలయం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, జనసేన నాయకుడు ఇక్కుర్తి వెంకటాద్రి నాయుడు, బాపట్ల కాపు సంఘం అధ్యక్షుడు ఇక్కుర్తి శ్రీనివాసరావు, పుప్పాల సాంబయ్య, బేసబత్తుని సత్యనారాయణ, ఆలయ మేనేజర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లేశ్వరస్వామి ఆలయంలో లక్ష దీపోత్సవం




రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఇసుకపల్లి లో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబా సమేత చెన్న మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో మంగళవారం పవిత్ర కార్తీక మాసం మాస శివరాత్రి సందర్భంగా దేవస్థానం లో లక్ష దీపోత్సవ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఆలయ ఈవో దివి వెంకట అప్పలాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు కొమ్మూరు శివరామకృష్ణ ప్రసాద్ కొమ్మూరు పవన్ కుమార్ శర్మ లు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళా మహిళామతల్లులు అమ్మవారిని దర్శించి వేద ఆశీర్వచ నము పొంది తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ సందర్భంగా ఈఓ దీవి వెంకట అప్పలాచార్యులు మాట్లా డుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచనల మేరకు అనగాని శివ ప్రసాద్ సహకారంతో కార్తీక మాసం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా వసతులు ఏర్పాటు చేశామని తెలిపా రు.ప్రతి భక్తునికి అర్చకులుపూజలు నిర్వహించి వేద ఆశీర్వచనము తీర్థ ప్రసాదములు అందచేశారు.



## చంద్రమౌళేశ్వరస్వామికి హారతులు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామం జాతీయ రహదారి పక్కన వెచ్చేసియున్న శ్రీ విద్యా చైతన్య పీఠంలో కార్తీక మాసం అంగారక చతుర్దశి సందర్భంగా మహా చంద్రమౌళేశ్వరస్వామి ఆలయంలో నందీశ్వరుడు, శివునికి ప్రత్యేక అభిషేకాలు, హారతులు,కర్పూర హారతులు ఆలయ అర్చక స్వాములు ఉదయ భాస్కర్,వెంకట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించి స్వామి వారిని దర్శించుకున్నారు. కర్పూర హారతి వెలిగించి ప్రదక్షిణలు చేశారు.భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భార్గవ రామ్, గ్రామ పెద్దలు మాడా శ్రీనివాసరావు, దొడ్డా రామారావు,మాడా రాంబాబు,బీసాబత్తుని నాగఅంజన ేయులు, రాజశేఖర్,డొంకేన సుబ్రహ్మణ్యం, బాపిరాజు, సాంబిరెడ్డి, అక్కల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శివ, పార్వతిల కల్యాణ మహోత్సవ వేడుక

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు లోని వేద పండితులు గ్రామ అర్చకులు వావిలాల సూర్యప్రకాశరావు,వి. వెంకట సుబ్రహ్మణ్యం,గృహ ఆవరణలో గల శ్రీ సాయిబాబా సత్సంగ కేంద్రం నందు మంగళవారం నాడు ఘనంగా గంగా పార్వతి సమేత మోక్ష రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడు కలు జరిగినవి. వీటికి ఉభయ దాతలుగా పారిశ్రామికవేత్త మట్టా వెంకట మురళీకృష్ణ, వెంకట రాధా కుమారిలు వ్యవహరించారు. వేద పండితులు వి. సూర్య ప్రకాష్ రావు, వెంకట సుబ్రహ్మణ్యం, హనుమంత ప్రసాద్, సము ద్రాల హిమకర్ లు ఈ శివకళ్యాణాన్ని వైభవంగా నిర్వహి ంచారు. ఈ పూజల్లో ఎంవి.మురళీకృష్ణ, రాధా కుమారి, దంపతులు, వి నాగ సాయి కృష్ణ శర్మ దంపతులు కూర్చున్నారు. భక్తులు మహిళలు అధిక సంఖ్యలో శివ పార్వతీల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు.



## నూతన దంపతులను ఆశీర్వదించిన మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని ఎని మిదో వార్డ్ నర్రావానిపాలెంలో నివాసం ఉంటున్న పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దొప్పలపూడి వెంకట దుర్గాప్రసాద్ – శ్రీదేవి దంపతుల కుమార్తె వివాహం శని వారం జరిగింది. ఆ మేరకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం వారి ఇంటికి వెళ్లి నూతన దంపతులు దుర్గా భవాని – భార్గవ్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలి పారు. మంత్రి వెంట నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# పి.సి.పల్లి అభివృద్ధికి కృషి

**టిడిపిలో చేరిన పి.సి.పల్లి సర్పంచ్ మరియమ్మ**

**ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి**



కనిగిరి,మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వీడి, తెలుగుదేశం పార్టీ పట్ల ఆకర్షితులై పిసి పల్లి సర్పంచ్ తాళ్ళూరి మరియమ్మ మంగళవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి టిడిపి కండువా కప్పి ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు. అభివృద్ధి ప్రజాసేవ, పారదర్శక పరిపాలన పట్ల నమ్మకం కలిగి తాళ్ళూరి మరియమ్మ టిడిపిలో చేరినట్టు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో పని చేసే ప్రజాప్రతినిధులు టిడిపి బలోపేతానికి ప్రధాన బలం అన్నారు. పిసి పల్లి పంచాయతీ అభివృద్ధికి అన్ని విధాల కలిసి పనిచేసుకుందాం అని అన్నారు. పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఇచ్చి సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు వేమూరి రామయ్య, సానికొమ్ము విజయభాస్కర్ రెడ్డి, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన ఇండ్లచెరువు

దొనకొండ, మేజర్‌న్యూస్: ఇండ్లచేరువు గ్రామం అయ్యప్ప నామ స్మరణతో మార్మోగింది ఆ గ్రామానికి చెందిన గుండవరం పెద్దన్న అరటి మండపాలతో పడిపూజ భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు గురుస్వామి మత్తేభం వెంకటేశ్వర్లు స్వామి వారికి పంచామృతాఅభిషేకాలు ప్రత్యేక పూజలు చేసి వివిధ రకాల పూలమాలతో అందంగా అలంకరించారు చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి మాల ధరించి స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు స్వాములకు వచ్చిన భక్తులకు భజన కార్యక్రమం ఏర్పాటు చేసిన స్వామి తీర్థప్రసాదాలు అందించి బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు

# చదువుతో పాటు ఆటల్లో రాణించాలి: తెదేపా అధ్యక్షుడు షేక్ ఫిరోజ్



కనిగిరి, మేజర్‌న్యూస్: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఐదవ రోజు భాగంగా కనిగిరి పట్టణ బాలికల ఉన్నత పాఠశాల నందు విద్యార్థినీ విద్యార్థులకు ఆటల పోటీలు వ్యాసరచన డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. గ్రంథపాలకుడు అహ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కనిగిరి పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచి విద్యార్థినీ విద్యార్థులకు క్రీడలు తప్పనిసరి అని తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలియజేశారు .తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దొడ్డ సురేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా పోటీలలో పాల్గొనడం వలన మానసిక వికాసం పెంపొందుతుందని తద్వారా మేధాశక్తి పెరుగుతుందని అన్నారు. కనిగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు అహ్మద్ మాట్లాడుతూ కనిగిరి ప్రాంత విద్యార్థులు ఆటలలో జాతీయస్థాయికి ఎదుగుతున్నారని ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గ సాంస్కృతిక విభాగ అధ్యక్షులు షేక్ గయాజ్ బాషా, పాఠశాల ఇంచార్జ్ నాగ పద్మజ, లక్ష్మీ నరసింహ, శ్రీను, రమణయ్య, గోపి సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ ఛైర్మన్ శివారెడ్డిని కలిసిన సురేష్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ ఆథారిటీ చైర్మన్ అరె శివారెడ్డిని ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ ఎజెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విన్నకోట సురేష్ మర్యాదపూర్యకంగా కలిశారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ ఎజెంట్స్ సమస్యలు గూర్చి చర్చించారు. అనంతరం రిజిస్ట్రేషన్ ఫీజు రూ 10 వేలు ఉండగా దానిని రూ 5 వేలు తగ్గిస్తే చాలా మంది ఎజెంట్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ ప్రభుత్యం దృష్టికి తీసుకెళ్ళు తప్పకుండా ఎజెంట్స్ రిజిస్ట్రేషన్ ఫీజు తగ్గే విధంగా చూస్తాను అని హామీ ఇచ్చారు. ఆయన్ను కలిసిన వారిలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పచ్చిపులుసు రవి కుమార్, రాష్ట్ర సెక్రటరీ విష్ణు వర్ధన్, ఆఫీస్ అడ్మిన్ శివ కళ్యాణ్‌లు ఉన్నారు.

# వస్త్ర బహుకరణ వేడుకలో ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు వెంకటాపురం గ్రామంలో జరిగిన శుభ కార్యక్రమంలో గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. ఆ గ్రామంలో జంపాల వెంకటేశ్వర్లు, కృష్ణకుమారి దంపతుల కుమార్తె నీలిమ నూతన వస్త్ర బహుకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో



దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, తూర్పు వెంకటాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు కర్నాటి నారాయణ, గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజుల్లో ఎంక్వయిరీలు పూర్తి చేయాలి

### జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో భాగంగా పెండింగ్లో ఉన్న క్లెయిమ్ ఫారం 6,7,8లు వారం రోజులలో ఎంక్వయిరీలు పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో ఒంగోలు నియోజక వర్గానికి సంబంధించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు సంబంధించి సూపర్వైజర్లు, బిఎల్ఓ లతో జరిగిన సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు పాల్గొని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు సంబంధించి పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజనలో భాగంగా 2002 సంవత్సరము ఓటరు లిస్టు లోని పేర్లు మరియు ప్రస్తుతం 2025 సంవత్సరము యొక్క ఓటరు లిస్టు లోని పేరులకు మ్యాపింగ్ ప్రక్రియ చేయాలన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న క్లెయిమ్ ఫారం 6,7,8లు వారం రోజులలో ఎంక్వయిరీలు పూర్తిచేయాలని సూచించారు. ఈసమావేశంలో ఈఆర్ఓ, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, ఒంగోలు, కొత్తపట్నం తహసిల్దార్లు మధుసూధనరావు, శ్రీమతి శాంతి, ఎఈఆర్ఓలు రామానాయుడు, సలోమి, భూపాల్ రెడ్డి, రాజశేఖర్ రావు, బాబురావు, సుధాకర్ రావు, సూపర్వైజర్లు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# కూటమి పాలనలో దర్శి అభివృద్ధి పరుగులు: గొట్టిపాటి లక్ష్మీ





**దర్శి పట్టణంలో డ్రైన్లుకు భూమి పూజ, నూతన వీధి లైట్లు ప్రారంభం**

దర్శి, మేజర్‌న్యూస్ :రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై నమ్మకం ఐటీ పరిశ్రమల మంత్రి నారా లోకేష్ కృషితో రాష్ట్రానికి 18 నెలలు కాలంలో 23 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. దర్శి మున్సిపల్ పరిధిలో శివరాజ్ నగర్, సాయినగర్ నందు మంగళవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సైడ్ డ్రైన్స్‌కు భూమిపూజ, నూతనంగా ఏర్పాటు చేసిన వీధి లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజల అవసరాలు తీర్చడం ప్రజల బాగోగులు చూడడమే లక్ష్యంగా మన కూటమి ప్రభుత్వ 18 నెలల పాలన జనరంజకంగా సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖమాత్యులు నారా లోకేష్ బాబు ఆంధ్ర రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దీ లక్ష్యంగా పెట్టుబడులు రాబట్టేందుకు చేస్తున్న కృషి మనందరి భవిష్యత్తుకు మేలు చేసే విధంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా రూపుదిద్దుకోగలిగాం, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నాం, రోడ్లు, డ్రైన్లు ఎలక్ట్రికల్ వసతికి దాదాపు 5 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు తీస్తున్నాయి. అంతేకాక మినీ స్టేడియం, ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి, డిగ్రీ కాలేజీ నిర్మాణం, కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం, టిటిడి కళ్యాణమండపం నిర్మాణం ఇలా దర్శి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంగా మన నిరంతరం పని చేస్తున్నాం మనది పనిచేసే ప్రభుత్వం గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో అరాచకం విధ్వంసం తప్ప కులమతాల మధ్య చిచ్చుపెట్టి అభివృద్ధి లేకుండా వినాశనం చేశారు. తిరిగి మన కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి ఎజెండాగా ముందుకు వెళుతున్నాం త్వరలో అన్నా కాంటీన్ కూడా దర్శి పట్టణంలో ప్రారంభించుకోబోతున్నామని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మున్సిపల్ కమిషనర్ వై మహేష్, దర్శి మున్సిపల్ ఎ ఈ శ్రీరామమూర్తి, మున్సిల్ సిబ్బంది, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్నా, కౌన్సిలర్ రాంగిరి, శివరాజ్ నగర్,సాయినగర్ లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, క్లస్టర్స్, యూనిట, బూత్ ఇంచార్జీలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## బాలల హక్కుల పరిరక్షణ మన అందరి బాధ్యత: ఎస్ఐ

కనిగిరి, మేజర్‌న్యూస్: బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా కనిగిరి మండలం కంచర్లవారిపల్లి పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డిడిసిపి యు సహకారంతో ఐసిడిఎస్, పోలీస్ శాఖ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పి. ఈశ్వర్‌రెడ్డి అధ్యక్షతన బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కనిగిరి ఎస్.ఐ శ్రీరామ్ మాట్లాడుతూ బాలల రక్షణలో పోలీస్ విభాగం ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. పిల్లలపై జరిగే ఏ రకమైన హింస లేదా వేధింపులు గమనించిన వెంటనే పోలీస్ 100, సమీకృత హెల్ప్ నెంబర్ 112, 1098 చైల్డ్ హెల్ప్ లైన్‌కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. వెంటనే వారికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు .బాలల చట్టాలపై అవగాహన కలిగిస్తూ బాల్యవివాహాలు, బాల కార్మికులు, పిల్లల అక్రమ రవాణా వంటి నేరాలను పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ కఠినంగా పనిచేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా బాలికలకు ఏర్పాటుచేసిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన బాలికలకు బహుమతులు ఎస్ఐ శ్రీరామ్ చేతుల మీదగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎంవిఎస్ పార్వతి, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, మహిళా సంక్షేమ కార్యదర్శి శాంత కుమారి, ఎఎన్ఎం మహాలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైలం ఘాట్ రోడ్డులో రోడ్డు ప్రమాదం

### ఆర్టీసి బస్సు, బైకు ఢీ – ఒకరు మృతి
### మరొకరికి తీవ్ర గాయాలు





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: శ్రీశైలం ఘాట్ రోడ్డులో చిన్నారుట్ల సమీపన మంగళవారం సాయంత్రం మార్కాపురం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, బైకు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ఇద్దరిలో ఒక్కరు షేక్.ఖాజావలి అక్కడికక్కడే మృతి చెందగా బైకుపై ఉన్న స్వామి కితీవ్రంగా గాయపడ్డాడు. అంబులెన్స్‌లో సుండిపెంట ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. బైకు పైన ఉన్న ఇద్దరు కనిగిరి వాసులు. మార్కాపురం నుంచి శ్రీశైలం వెళుతున్న బస్సు, శ్రీశైలం నుంచి దోర్నాల వైపు వెళ్తున్న బైక్ ఢీకొనడంతో ఈదుర్ఘటన చోటుచేసుకుంది. ఘటనపై సమాచారం అందుకున్న దోర్నాల ఎస్.ఐ. వి మహేష్, సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రెవెన్యూ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెదగొల్లపల్లి హనుమంతపురం రెవిన్యూ సోమిత్ర గ్రామ సభలను హనుమంతపురం సచివాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిథులుగా ఎంపీడీవో రంగ సుబ్బరాయుడు పాల్గొని మాట్లాడుతూ ప్రతి గృహమునకు సంబంధించిన హద్దులు వారి స్థిరాస్తుల వివరములు తెలియజేసేందుకు సుమిత్ర గ్రామసభలను నిర్వహిస్తున్నామని అన్నారు అవకాశాన్ని మండలంలోని అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ఫోటో, వీడియో గ్రాఫర్ల వన భోజన మహోత్సవం

### సీనియర్ ఫోటో, వీడియో గ్రాఫర్లకు ఘన సన్మానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: కార్తీక మాసం సందర్భంగా ఈ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఒంగోలు వారి వనభోజన కార్యక్రమం కొత్తపట్నం అమరా గార్డెన్స్ లో ఘనంగా జరిగింది ముందుగా తాగురే గారి చిత్రపటానికి పూలమాలతో అసోసియేషన్ కార్య వర్గం వారిని కొనియడం జరిగింది. ఈ కెమెరా ఈరోజు మనిషి ప్రతిబింబాన్ని రోజువారి జరిగే అన్ని రకాల కార్యక్రమాల్ని కెమెరా మాత్రమే చూపించగలదు సమాజంలో ఫోటో గ్రూపు వృత్తి చాలా విలువలతోటి చాలా కష్టం తోటి కూడుకున్నది అని సీనియర్ కెమెరామెన్ ఉదయ్ వీడియో హరి బాబు గారు తెలిపారు. అసోసియేషన్ సభ్యులు విచ్చేసి ఆకృతి ప్రింటెక్ విజయవాడ కలర్



ల్యాబ్ వారి ఫోటో ఆల్బమ్స్ నూతన విధానాల్ని అదేవిధంగా ఇండియా పోస్ట్ వారు గ్రూప్ ఇన్సూరెన్స్ పథకాన్ని ఉపయోగించుకున్నారు. కోఆర్డినేటర్ ఇండియా పోస్ట్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని వంశీకృష్ణ దగ్గరుండి పర్యవేక్షించారు. తదుపరి సాంస్కృతి కార్యక్రమాలు సీనియర్ల అనుభవాలు కెమెరాల్లో నూతన పద్ధతులు వాటిని ఏ విధంగా ఉపయోగించు కోవాలి, కెమెరా ధరలు 50 వేల నుండి 10లక్షల వారికి వివాహాలకు ఉపయోగించడం జరుగుతుంది. ఒకప్పుడు 800 రూపాయల వీడియోగ్రఫీ నుంచి ఎనిమిది లక్షల రూపాయల వరకు వివాహ కార్యక్రమాలు గాని ఫంక్షన్లకు గాని ఖర్చుపెట్టే స్థాయికి ఫోటోగ్రఫీ ఎదగటం గొప్ప పరిణామమని జెమిని శ్రీనివాస్ తెలిపారు. సభ్యులం దరికీ క్రమశిక్షణతో ఉండి విజయవాడ ఆకృతి ప్రింట్ కలర్ ల్యాబ్ వారు ఏర్పాటు చేసిన విందుని స్వీకరించి ఫోటోగ్రఫీ కుటుంబం యొక్క ఐక్యతను చాటుటం చాలా సంతోషంగా ఉందని ప్రెసిడెంట్ దగ్గుమాటి వెంకటరావు సెక్రటరీ శేఖర్, ట్రెజరర్ రసూల్ తెలిపారు. సీనియర్ ఫోటోగ్రాఫర్స్ కి 15 మందికి దృశ్యాలువాతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి జయ ప్రదం చేసిన సభ్యులందరికీ వైస్ ప్రెసిడెంట్ ఉప్పు టూరు చంద్రశేఖర్ తెలిపారు. ఎప్పుడు ప్రోత్సాహం అందిస్తున్నటువంటి పాత్రికేయ మిత్రులకు సెవెన్ స్టూడియో ప్రదీప్ అభినందనలు తెలియజేశారు.

# డిప్లమా బిటెక్ విద్యార్థులకు మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం

మార్కాపురం, మేజర్‌న్యూస్: జార్జి ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో మొదటి సంవత్సరం బిటెక్ మరియు డిప్లమా విద్యార్థులకు మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం స్థానిక డాక్టర్. శ్యామ్యూల్ జార్జ్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల లో మంగళవారం మొదటి సంవత్సరం బిటెక్ మరియు డిప్లమా విద్యార్థులకు మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్ వారి ఎంపవర్ కార్యక్రమ నిర్వాహకులు ప్రముఖ మానసిక ఆరోగ్య నిపుణులు సాంబశివ రెడ్డి విచ్చేసి కమ్యూనికేషన్ టైం మేనేజ్మెంట్ పబ్లిక్ స్పీకింగ్, సెల్ఫ్ మేనేజ్మెంట్ తదితర అంశాలపై



విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక శాస్త్ర ప్రకారం ఎవరైనా వెయ్యి గంటలు ఒక అంశం మీద ఏకాగ్రత సాధిస్తే వారు ఆ అంశంపై పట్టు సాధించి నిపుణతను పొందుతారని 24 గంటల సమయంలో సుమారు 5 గంటల సమయము మన యొక్క నిపుణతను పెంపొందించుకోవడానికి అందుబాటులో ఉంటుందని తద్వారా ఏదైనా ఒక నైపుణ్యాన్ని సంపాదించుకోవడానికి సమయం ఉంటుందని విద్యార్థులు ఈ విషయంలో ఈ సమయాన్ని వృధా చేస్తే ఆ నైపుణ్యాలను నేర్చుకోలేరని కనుక సమయ పాలనను విద్యార్థి దశలోనే పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ,డీన్ అకాడమిక్స్, ఫస్ట్ ఇయర్ అసిస్టెంట్ డీన్,వివిధ విభాగాధిపతులు మరియు ఫస్ట్ బీటెక్, డిప్లమా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో శివయ్యకు మాస శివరాత్రి పూజలు

త్రిపురాంతకం మేజర్ న్యూస్: జిల్లాలోని పుణ్యక్షేత్రమైన శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామివారి కి కార్తీకమాసంలో మాస శివరాత్రి పూజలు శాస్త్రోక్తంగా వేద పండితులచే మేళ తాళాలతో వైభవంగా పూజలు జరిగాయి ఈ మాస శివరాత్రి పూజలను. ఆలయ ప్రధాన అర్చకులు ధూపాటి విశ్వం నారాయణ శర్మ శివపార్వతులకు మహన్యాస పూర్వక అభిషేకములు నిర్వహించారు స్వామివారిని దర్శించ వచ్చినభక్తులకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి అనిల్ కుమార్ దేవస్థానం సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శించుకునే వారికి సౌకర్యాన్ని కల్పించారు. స్వామివారికి మంగళవారం తెల్లవారుజామునుండే గణపతి పూజతో ప్రారంభం చేసి విభూదితో పంచామృతాలతో శివయ్యకు అభిషేకం చేశారుశివపార్వతు లకు పట్టు వస్త్రము ధరింపజేసి మారేడు బిల్వపత్రాలతో పూలమాలలతో అద్భుతంగా అలంకరింపజేశారు, సంవత్సరానికి ఓసారి మహాశివరాత్రి వస్తుంది కానీ నెల కు ఒకసారి మాస శివరాత్రి వస్తుంది. అందులో కార్తీకమాసంలో వచ్చిన మహాశివరాత్రికి ప్రత్యేకంగా శివ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి దర్శించుకుంటారు ఈరోజు మనసులో తమ కోరికలు సంకల్పం చేసుకు ని మనసారా శివయ్యను భక్తిశ్రద్ధలతో తమ కోరికలు నెరవేర్చాలని కోరిక తప్పనిసరిగా నెరవేరుతాయని పూర్వం నుండి స్వామిని కొ లిచేవారు భక్తులు పురాణ శాస్త్రవేత్తలు చెప్పుకుంటారు ఈ క్రమంలోనే స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకుంటారు అందుకోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చి ప్రత్యేకంగా పూజ నిర్వహించి దర్శించుకోవడం గొప్ప విశేషం.



## సామాన్యులకు వైకుంఠ ద్వార దర్శనం హర్షణీయం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: తిరుమల శ్రీవారి వైకుంఠ ఏకాదశి సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాన్ని పది రోజులు పాటు కల్పిస్తూ టీటీడీ ప్రకటించడం హర్షనీయమని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. డిసెంబర్ 30వ తేదీ నుండి వచ్చే ఏడాది జనవరి 8వ తేదీ వరకు భక్తులకు ఈ ప్రత్యేక దర్శనవకాశం ఇస్తూ సాధారణ భక్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరమన్నారు. పది రోజుల కాలంలో 182 గంటల దర్శన సమయం ఉండగా.. అందులో 104 గంటలు సాధారణ భక్తులకే ప్రత్యేకంగా కేటాయిస్తూ తీసుకున్న టిటిడి నిర్ణయం సామాన్య భక్తులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. వైకుంఠ దర్శనాల ప్రారంభమయ్యే మూడు రోజులు రూ. 300 దర్శనం, శ్రీవాణి దర్శనాలు రద్దుచేసి, జనవరి 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు రోజుకు 15 వేలు రూ. 300 దర్శన టికెట్లు, 1000 శ్రీవాణి దర్శన టికెట్లు రెగ్యులర్ పద్ధతిలో కేటాయించడం, మొదటి మూడు రోజులకు ఈ– డ్రిప్ ద్వారా టికెట్లు కేటాయించడం హర్షణీయం అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో సామాన్య భక్తులకు సర్వదర్శనం చేయటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని డాక్టర్ లక్ష్మి తెలిపారు.



# విస్తృతంగా శక్తి బృందాల అవగాహన సదస్సులు

సూర్య ప్రతినిధి బాపట్ల




బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా శక్తి బృందాలు పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా పాఠశాల విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి డెమో చేసి ఏది గుడ్ టచ్, ఏది బ్యాడ్ టచ్ అనే విషయాలను, కళాశాలలోని విద్యార్థినిలకు శక్తి యాప్, మహిళలకు సంబంధించిన చట్టాలు, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు తదితర పలు విషయాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా మహిళ ఎస్సై ఎం. అనిత ఆధ్వర్యంలోని బాపట్ల జిల్లా హెడ్‌క్వార్టర్స్ శక్తి బృందం మంగళవారం బాపట్ల మండలం జిల్లెలమూడి గ్రామంలో గల మాతృశ్రీ ఓరియెంటల్ కాలేజీలోని విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో శక్తి యాప్ ఏ విధంగా మొబైల్ ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవాలి, దానిని అత్యవసర పరిస్థితుల్లో ఏ విధంగా వినియోగించుకోవాలి, యాప్‌లో నిక్షిప్తమై ఉన్న విస్తృతమైన సమాచారం తదితర విషయాల గురించి అవగాహన కల్పించారు. దానితో పాటు ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, ఆ నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఏ విధంగా వ్యవహరించాలి, మహిళలకు సంబంధించిన చట్టాలు, పోక్సో (POCSO) చట్టం, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయి, వాటి బారిన పడకుండా ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలనే విషయాలపై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల హెడ్‌క్వార్టర్స్ శక్తి బృందం ఎస్ఐ ఎం.అనిత, వారి బృందం సభ్యులు, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



## టీచ్ టూల్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: బేస్తవారిపేట స్థానిక బాలుర ప్రజా పరిషత్ పాఠశాలల టిచ్ టూల్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ లు ఎన్ మధుసూదన్ రెడ్డి, సీవీ రమణారెడ్డి లు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం టీచ్ టూల్ పరిశీలకులకు నిర్వహించిన రెండు రోజుల టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో బోధన నాణ్యతను పరిశీలించి మెరుగుపరచడానికి టీచ్ టూల్ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. శిక్షణా తరగతుల్లో పరిశీలకులు అన్ని విషయాలు తెలుసుకొని పాఠశాలలకు వెళ్లి అబ్జర్వేషన్స్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో క్లస్టర్ చైర్మన్ ఎం. శ్రీదేవి, టీచ్ టూల్ పరిశీలకులు పాల్గొన్నారు.



## పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చిన్నగంజాం మేజర్‌న్యూస్: పెదగంజాం పంచాయతీలో సోమవారం జరిగిన కార్యక్రమంలో పిఎమ్ఎఫ్ఎమ్ఈ పథకంలో భాగంగా రూ. 1.5 లక్షల విలువ చేసే కారపు, పిండి మిల్లును లబ్ధిదారు జొన్నలగడ్డ శ్యామలకు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆసోది సుబ్బారెడ్డి, యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రవణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సిసి వెంకటస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ అనుబంధ సబ్సిడీతో లబ్ధిదారులు మిల్లును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెద్దగంజాంలో పిండి మర సమస్యకు పరిష్కారమవడంతో పాటు కుటుంబానికి ఉపాధి లభిస్తుందని నాయకుడు సుబ్బారెడ్డి అన్నారు. వివోఏ ఈశ్వరమ్మ, ఇతరులు పాల్గొన్నారు.

## కళారూపాల్లో ప్రావీణ్యం సాధించాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పురపాలక సంఘంపరిధిలోని శాఖ గ్రంధాలయవారోత్సవాల్లో భాగముగా ఐదవ రోజు మంగళవారంనాడు గ్రంథాలయంలో బాలికలకు భరతనాట్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగినఈ. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి .స్వరూప రెడ్డిహాజరై ఈ సందర్భంగా ప్రసంగిస్తూ విద్యార్థులు విద్యతోపాటు అన్నిరంగాల్లో రాణించాలని సంగీతం నృత్యం చిత్రలేఖనం వంటి కళలు మానసిక వికా సానికి దోహద పడ తాయి విద్యార్థులు చరవానికి ఆమడ దూర ంలో ఉండాలనిఅన్నారు విశ్రాంత ఆచార్యులు ఎస్ .నారాయణ రెడ్డి మాట్లా డుతూ ప్రతి ఒక్కరి లో ఒక్కో ప్రతిభా పాటవాలు దాగి ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకు రాలు ఎన్ ప్రసన్న కుమారి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బి.రామిరెడ్డి ప్రధాన కార్య దర్శి జి కిషోర్ కార్యదర్శి ఎస్డి ఫరూఖ్ విశ్రాంత ఉద్యో గులు కే .తిరుపతి రెడ్డి ఏం కాశీశ్వరరావు డి.నారాయణరెడ్డి పి. వెంకట రామిరెడ్డి పి. జయరావ్ డి.ముసల్ రెడ్డి భరత నాట్యం ప్రద ర్శన చేసిన తల్లి దండ్రులు పాఠకులు పాల్గొన్నారు.



## బాధితులకు అండగ కోన రఘుపతి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి ఆదేశాలు మేరకు పిట్టలవాని పాలెం మండలం చందోలు, జుల్ఫా వీధిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో భాదితులకు వైస్సార్సీపీ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో 'నిత్యవసర వస్తువులు మరియు 10 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది'. వారికి అన్ని వేళల్లో అండగా వుంటాం అని భరోసా కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధిత కుటుంబం పట్ల ప్రభుత్వం పూర్తి సహాయ సాకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ షేక్ బాజీ, ఏపీ రాష్ట్ర మైనార్టీ డెవలప్మెంట్ కార్యదర్శి అహ్మద్ హుస్సేన్, పిట్టల వానిపాలెం మండలం వైస్సార్సీపీ యువజన అధ్యక్షుడు షేక్ మౌలాలి, గ్రామ పార్టీ అధ్యక్షుడు అమీర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ గౌస్ ఖాన్, వైయస్సార్ సిపి నాయకులు మునీర్,ఇషాక్, సుమంత్,అహమ్మద్,తదితరులు పాల్గున్నారు.



## అనుమతులు లేకుండా పొగాకు సాగు చేయరాదు

తాళ్ళూరు, మేజర్‌న్యూస్: 2025 రబీ సీజనేశు పొగాకు సాగు చేయుటకు తప్పని సరిగా పొగాకు బోర్డు అనుమతులు, ప్రైవేటు కంపెనీల వారి ఒప్పంద పత్రా లు తప్పని సరిగా ఉండాలని, అనుమతులు లేకుండా పొగా కు వేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకో వడం జరు గుతుందని మండల వ్యవ సాయధికారి బి. ప్రసాదరావు తెలిపారు.

## ఎరువుల వినియోగంపై అవగాహన



పిట్టల వానిపాలెం, మేజర్‌న్యూస్: మండలం ఖాజీపాలెం రైతు సేవ కేంద్ర పరిధిలో రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా సమర్థవంతమైన ఎరువుల యాజమాన్యంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సత్యానంద్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం యొక్క ఉద్దేశము మరియు ఎరువులు సమర్థవంతమైన వినియోగంపై రైతులకు తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాట్ సెంటర్ కోఆర్డినేటర్ బాపట్ల డాక్టర్ కే అచ్యుత రాజు మాట్లాడుతూ రైతులు ముందుగా తమ భూములను మట్టి నమూనాలు పరీక్షించి అందులో ఉన్న పోషకాల స్థాయి తెలుసుకుని వాటి ఆధారంగా ఎరువులను వినియోగించాలి. పంట అవసరాలకు అనుకూలంగా ఎరువుల మోతాదును దశల వారీగా విభజించి ఉపయోగించడం వల్ల దిగుబడి మెరుగు పడటమే కాకుండా వ్యవసాయ భారం కూడా తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమానికి నీటి సంఘం ప్రెసిడెంట్ రుద్రరాజు, సత్యనారాయణ రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు కే ప్రశాంతి, సిహెచ్ సుదర్శన రావు రైతులు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి కృషి చేస్తాం: తమ్మారెడ్డి



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండల జనసేన అధ్యక్షుడు ఉగ్గిరాల మార్కండేయులు మంగళవారం సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ చైర్మన్ తమ్మారెడ్డి శివశంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మండల అభివృద్ధి, పరిశ్రమల స్థాపన, స్థానిక యువత ఉపాధి అవకాశాలపై ఇరువురూ చర్చించారు. చిన్న పరిశ్రమలు ఏర్పడితే గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పెరుగుతుందని మార్కండేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శివశంకర్ మాట్లాడుతూ పరిశ్రమల విస్తరణకు ప్రభుత్వం కృషి చేస్తోందని, భూసేకరణ, మౌలిక సదుపాయాల కల్పనలో స్థానిక నేతలు సహకరిస్తే అభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు.

## నేడు విద్యుత్తు నిలిపివేత



పామూరు, మేజర్ న్యూస్ : పామూరు పట్టణ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు సంబంధించిన రూరల్ డెవలప్‌మెంట్ స్కీమ్ అభివృద్ధి పనుల కారణంగా నేడు ఉదయం విద్యుత్ నిలిపి వేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ షేక్ జిలాని తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు రెండు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోనున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి పనులలో భాగంగా ఫీడర్ లైన్ సర్దుబాటు, డిస్ట్రిబ్యూషన్ ప్యానెల్ మెరుగుదల, టెక్నికల్ అప్‌గ్రేడేషన్ చేపడుతున్నందున ఈ షట్‌డౌన్ తప్పనిసరిగా అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ నిలిపివేత పామూరు పట్టణ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు వర్తిస్తుందని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల కోసం నిలుపుదల చేస్తున్నామని ప్రజల సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ షేక్ జిలాని తెలిపారు.

## వైసిపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం





రేపల్లె మేజర్‌న్యూస్: ఎదుటి వ్యక్తికి సేవ చేయాలనే దృక్పథంతో వైసీపీ నాయకులు అన్ని వేళలా ముందుంటారని వైయస్సార్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. మంగళవారం వైయస్సార్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చిమట బాలాజీ జన్మదినోత్సవం పురస్కరించుకొని పేదలకు చీరల పంపి ణీ చేసి అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ చిమట బాలాజీ అంచలంచలుగా ఎదుగుతూ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పదవి తీసుకోవడం అభినందనీయమన్నారు. పుట్టిన రోజు సంద ర్భంగా పేదలకు బట్టలు పంపిణీ చేయడం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీ యం అన్నారు. జగన్మోహన్ రెడ్డి పార్టీ స్థాపిం చిన నాటి నుంచి నేటి వరకు ఆయన అడుగు జాడల్లో నడుస్తూ నమ్మిన బంటు లా ఉన్నారని తెలిపారు. బాలాజీ పార్టీ కోసం చేస్తున్న కృషిని చూసి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర కాపు కారరేషన్ డైరెక్టర్ పదవి అప్పగించారని ప్రస్తుతం పార్టీకి బాలాజీ సేవలను గుర్తించి జనరల్ సెక్రెటరీ గా నియమించారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి యార్లగడ్డ మదన్, పార్టీ పట్టణ అధ్యక్షులు కరేటి శేషగిరి, నియోజ కవర్గంలోని వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్య కర్తలు తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు

నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మంత్రిపాలెంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు మంత్రిపాలెం శాఖా గ్రంథాలయం వద్ద పిఏసీఎస్ డైరెక్టర్ కంతేటి చంద్రశేఖరరావు నేతృత్వంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి జొన్నా బ్రహ్మేంద్ర, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల







## పలువురిని పరామర్శించిన మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని రెండవ వార్డుకు చెందిన మిద్దెబోయిన పాపారావు భార్య ఇటీవల క్యాన్సర్ వ్యాధితో మరణించింది. విషయం తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా 19వ వార్డుకు చెందిన రంకెల వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో పరమపదించగా వారి నివాసానికి వెళ్లి వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. పట్టణంలోని 18వ వార్డు కట్ట కింద పాలెం లో నివాసం ఉంటున్న స్టాలిన్ మాస్టర్ భార్య అనారోగ్యంతో బాధపడుతుండటంతో విషయం తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్య విషయమై అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



## తీర ప్రాంతాల్లో తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

### కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఆమంచి కృష్ణమోహన్

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గంలోని సముద్ర తీర ప్రాంతాలలో దెబ్బతిన కల్వర్ట్ లు, రహదారుల మరమ్మతులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని చీరాల మాజీ ఎమ్మెల్యే అమంచి కృష్ణమోహన్ కలెక్టర్ వినోద్ కుమార్ ను కోరారు. బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్‌ను బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈక్రమంలో చీరాల నియోజకవర్గంలోని సముద్ర తీర ప్రాంతాలలో మొంథా తుపాన్ ప్రభావంతో పూర్తిగా దెబ్బతిన్న వాడరేవు,రామాపురం, పొట్టిసుబ్బాయిపాలెం, కఠారివారిపాలెం తదితర ప్రాంతాలలో (బ్రిడ్జ్) కల్వర్ట్‌లను నేటికి మరమ్మతులు చేయకపోవడంపై కలెక్టర్‌కు సమస్య తీవ్రతను వివరించారు. ఇదే క్రమంలో సమస్యను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ ఆమంచి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముంథా తుపాన్ ప్రభావంతో కల్వర్ట్‌లు పూర్తిగా దెబ్బ తినడం వల్ల తీర ప్రాంతంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని తెలిపారు. ఇదే క్రమంలో వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీలోని సిలోన్ కాలనీ వాసుల సమస్యను సైతం కాలనీ వాసులతో కలిసి కలెక్టర్‌కు విన్నవించారు. గత కలెక్టర్ రెండు ఎకరాల భూమిని సిలోన్ కాలనిలో నివాసముండే ( కార్మికులు ) కాలనీ వాసులకు కేటాయించగా పక్కనే ఉన్న (విద్యుత్ ఉపకేంద్రం ) విద్యుత్ అదికారులు స్థలం తమదంటూ ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాన్ని కాలనీవాసులతో కలిసి కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో చీరాల, వేటపాలెం జడ్పీటీసీ సభ్యులు ఆకురాతి పద్మిని, బండ్ల తిరుమల దేవి పాల్గొన్నారు.

## వంగవీటి రంగా రాజకీయ జీవితం ఆదర్శం: గొట్టిపాటి లక్ష్మి





దర్శి, మేజర్‌న్యూస్: పేద ప్రజల పాలిట ఆపద్బాంధవుడు వంగవీటి మోహన్ రంగా అని, సామాజిక సమ న్యాయం కావాలని అన్ని వర్గాల ప్రజలు సమానంగా ఉండాలని పరితపించే పేదల నాయకుడు రంగా అని దర్శి టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహానికి, స్వర్గీయ కనకం వెంకయ్య విగ్రహాలు దర్శి పట్టణంలోని అద్దంకి రోడ్డు, పంచాయతీ రాజ్ ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసుకునేందుకు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు కలువకొలను చందశేఖర్, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావులతో కలిసి భూమి పూజ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల్లో నా విజయాన్ని కాంక్షిస్తూ వంగవీటి రంగా తనయుడు రాధా వచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వంగవీటి రంగాతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గంలోని కాపు సోదరులు, దర్శి మండల టిడిపి అధ్యక్షులకు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్నా, శోభరాణి, 20వార్డ్ కౌన్సిలర్ కనకం మల్లేశ్వరి – శ్రీనివాసరావు, కర్ణ శ్రీను, వాసు, ఫణిదపు వెంకట్రామయ్య, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, క్లస్టర్స్, యూనిట, బూత్ ఇంచార్జీలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## లోకేష్ ఆధ్వర్యంలో విద్యా విధానం అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి** పాఠశాల విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా అందిస్తున్నామని ఆయన చెప్పారు.

**5,100 మందికి సైకిళ్ల పంపిణీ**

అద్దంకి నియోజకవర్గ పరిధి లోని వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన సుమారు 5,100 మందికి పైగా విద్యార్థులకు ఇప్పటి వరకు సైకిళ్లను ఉచితంగా అందించామని తెలిపారు. ఇందులో అద్దంకి జూనియర్ కళాశాల విద్యార్థుల కూడా ఉన్నారని గుర్తు చేశారు. పారిశ్రామిక, వ్యాపార వర్గాలు, దాతలు, సీఎస్ఆర్ నిధుల సహకారంతో ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులందరూ ఇటువంటి అవకాశాలను వినియోగించుకుని చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. సైకిళ్ల పంపిణీ తరువాత పాఠశాలల్లో హాజరు శాతం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా జాతీయ రహదారులపై సైకిళ్లతో ప్రయాణించేప్పుడు అప్రమత్తంగా ఉండాలంటూ విద్యార్థులకు మంత్రి సూచించారు. ప్రమాదాలు జరగకుండా, రోడ్డుకు పక్కగా వెళ్లేలా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలంటూ ఉపాధ్యాయులను ఆదేశించారు. సైకిల్ ప్రయాణాలపై తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు తగు జాగ్రత్తలు చెప్పాలంటూ కోరారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ స్వరూప రాణి, ఎంఈఓ వీరాంజనేయులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్, నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, గరిమిడి జగన్మోహనరావు, బోరెడ్డి ఓబుల్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకట్రావు, సొసైటీ అధ్యక్షులు అల్లంనేని బ్రహ్మానందస్వామి, గొట్టిపాటి కాజాస్వామి, యర్రం శ్రీనివాస్‌రెడ్డి, మురకొండ సుబ్బారావు, గుర్రం ఆదిశేకర్, వలపర్ల సుబ్బారావు, అమర్తలూరు ఏసాబు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ప్రకాశించిన 'ప్రకాశం'

**మొదటి పేజీ తరువాయి** ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్.పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఈ అవార్డు అందుకున్నారు. ఆరవ జాతీయ ఉత్తమ జల పంచాయతీ అవార్డుకు కనిగిరి నియోజకవర్గం, పెదచెర్లోపల్లి మండలం, మురుగమ్మి గ్రామ పంచాయతీ ఎంపికైంది.

2022 – 23 సంవత్సరంలో జిల్లాలో డ్వామా ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకంలో భాగంగా నీటి సంరక్షణ పనులను చేపట్టారు. వాటర్ షెడ్ నిధులు, ఇతర డిపార్ట్మెంట్ల భాగస్వామ్యంతో ఉత్తమ నీటి యాజమాన్య పద్ధతులు పాటించారు. ఇందులో భాగంగా 'రిడ్జ్ – టు – వ్యాలీ' విధానంలో వివిధ రకాలైన సహజ వనరుల యాజమాన్యపు పనులు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టడంలో మరియు భూగర్భ జలమట్టాలను పెంపొందించడంలో ఉత్తమ పద్ధతులను పాటించారు. ఖండిత కందకాల పనులు, చిన్న ఊట కుంటలు, పెద్ద ఊట కుంటలు, డగవుట్ పాండ్స్, అమృత్ సరోవర్లు, పూడికతీత పనులు చేయడం ద్వారా దాదాపు 8.21 లక్షల క్యూబిక్ మీటర్ల నీటిని నిలువ చేశారు.

ఇందుకుగాను 51 పనులకు దాదాపుగా రూ. 97 లక్షల నిధులు ఖర్చు చేశారు. ఈ పనులలో సాధించిన పురోగతిని తెలియజేసేలా డాక్యుమెంటేషన్ చేయించి గత ఏడాది అక్టోబర్లో కేంద్రానికి నామినేషన్ పంపించారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జూన్ నెలలో కేంద్ర బృందం వచ్చి క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించింది. భౌగోళికంగా భిన్న పరిస్థితులు ఉన్న ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో నీటి సంరక్షణ పనులలో సాధించిన పురోగతిని అభినందిస్తూ జిల్లాకు జాతీయస్థాయిలో రెండో ఉత్తమ పురస్కారాన్ని ప్రకటించింది. జిల్లా కలెక్టరుకు ఒక ట్రోఫీ, ప్రశంసాపత్రం, రూ.1.5 లక్షల నగదును అందించింది. ఈ పథకం అమలులో జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చేలా పనులను పర్యవేక్షించిన డ్వామా పిడి జోసెఫ్ కుమారును కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు అభినందించారు.







## సింగరకొండపై అఖండ జ్యోతిని నెయ్యితో ఏర్పాటు చేయండి

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ క్షేత్రంలో కొండపై దిగితో అఖండ జ్యోతిని ఏర్పాటు చేయాలని లక్కవరం కాశీ విశ్వేశ్వరస్వామి ఆశ్రమం పీఠాధిపతి కృష్ణస్వామి అన్నారు. సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం వద్ద మంగళవారం రాత్రి కోటి దీపోత్సవం కన్నుల పండువగా జరిగింది. కార్యక్రమంలో ముందుగా చిన్నారులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆలయ వేద పండితులు వంగల హరిశంకరావధాని మాట్లాడుతూ విశిష్టమైన రోజున కోటి దీపోత్సవం నిర్వహించడం వలన ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. గణపతి పూజ అనంతరం కృష్ణ స్వామి జ్యోతి ప్రజ్వలన చేయగా ఆలయ ఈవో తిమ్మా నాయుడు, పాలకమండలి చైర్మన్ మురళి సుధాకర్, పాలక మండల సభ్యులు వేదికపై దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1500 మందికి పైగా మహిళలు పాల్గొని దీపాలు వెలిగించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిఐ సుబ్బరాజు నేతృత్వంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పారిశుధ్య కార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం





రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజారోగ్య సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్) అన్నారు.మంగళవారం కార్తీకమాసం సందర్భంగా రేపల్లె అంకమ్మ చెట్టు దగ్గర రాజు తోటలో ఏఐటీయూసీ అనుబంధ సంఘంమున్సిపల్ పారిశుధ్య కార్మికుల కార్తీక వనసమారాధన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజారోగ్య సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జి ఎస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పారిశుధ్య కార్మికుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి ఉద్యోగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు.పట్టణంలో ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే పరిష్కారం చేయడానికి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆయన సోదరులు అనగాని శివప్రసాద్ ముందుంటారని తెలిపారు.జిల్లా ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ బద్దెల సామ్యూల్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధనకై ఐక్యమత్యంతో ఉంటే మీ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం దిగిరాక తప్పదన్నారు. కార్మికుల హక్కుల సాధనకై వివిధ రంగాలలో పని చేస్తున్న కార్మికులు తమ హక్కులను సాధించుకునేందుకు ఐక్యమత్యంతో మెలగాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు మాట్లాడుతూ కార్మికులు వారి హక్కుల సాధన కోసం ఐక్యమత్యంతో ప్రభుత్వంతో చర్చలు జరిపి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన విన్నవించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ, వైస్ చైర్మన్ తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా,జిల్లా సెక్రెటరీ కామ్రేడ్ ఎస్. కె . కరీముల్లా, రేపల్లె సిపిఐ పట్టణ సీనియర్ నాయకులు కామ్రేడ్ కన్నేగంటి రమేష్, ఏఐటీయూసీ ప్రతినిధులు కామ్రేడ్ సింగం వాణిశ్రీ, కామ్రేడ్ కోన శ్రీనివాసరావు, మున్సిపల్ డి ఈ మధుసూదన రావు, ఏ ఈ సామ్యూల్ జాన్, ఏఐటీయూసీ బాపట్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పడమటి బిక్షాలు,రేపల్లె మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ శిరంసెట్టి శ్రీనివాసరావు, మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## కుష్టి వ్యాధిగ్రస్తుల జాగ్రత్తలపై అవగాహన

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఇప్పటి పరిస్థితులు బట్టి ఏదో వచ్చిందని మానసికంగా కృంగి పోవాల్సిన అవసరం లేదని మొహసినా తాజ్ అన్నారు. కొత్తగా కుష్ట వ్యాధి వచ్చిన వారిని గుర్తించే భాగంగా సోమవారం భట్టిప్రోలు లోని ప్రతి గృహాన్ని దర్శించటం జరిగింది. గ్రామములోని గృహస్తు లతో భట్టిప్రోలు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మంగరాజు మాట్లాడుతూ కొత్తగా వచ్చిన కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించడం కోసం ఈ నెల 17వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమం భట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జరుగుచున్నదని తెలిపారు.ఈ సర్వేలో భట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారినీ డాక్టర్ మొహసినా తాజ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మంగరాజు, ఆశా వర్కర్లు కూరేటి రమాదేవి, పైయర్ల వెంకటేశ్వరమ్మ మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొనినవారిలో ఉన్నారు.



## హసనాబాద్, జమ్మిదోర్నాలలో పొలం పిలుస్తుంది

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని హాసనాబాద్, జమ్మిదోర్నాల గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామంలో సాగు చేసిన మిరప, కంది పంటలను సందర్శించి తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వీఏఏ రవి కుమార్, విహెచ్ఏ శిరీష, రైతులు పాల్గొన్నారు.

## కార్తీక్ వన భోజనాలు ఉద్యోగులలో ఐక్యతకు నిదర్శనం





రేపల్లె, మేజర్‌న్యూస్: కార్తీక్ వన భోజనాల ద్వారా ఉద్యోగులలో ఐక్యతను తెలుపుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో దక్షిణ కాశీగా పేరొందిన మోర్తోట శివాలయంలో ఏర్పాటుచేసిన వన సమారాధనలో పాల్గొని శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తమ విధులను ఐక్యతను ప్రదర్శిస్తూ అందరితో కలిసి మెలిసి విధులు నిర్వహించడం వల్ల పనులు త్వరితగతిన పూర్తవుతాయని ప్రజలకు కూడా సకాలంలో పనులను పరిష్కరించిన వారిగా ఉంటారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జీఎస్) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతి ఉద్యోగి ప్రతి నెల సకాలంలో జీతాలు తీసుకుంటూ అందంతో ఉన్నారని తెలిపారు.తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ రెవెన్యూ కార్యాలయంలో వివిధ సమస్యలపై వస్తున్న ఫిర్యాదులను తమ సిబ్బంది సత్వరమే పరిష్కరించి ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నారని అలాగే వృత్తి ధర్మ%శీ% పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రవిబాబు,మండల వ్యవసాయ శాఖ అధికారి మహేష్ బాబు,ఆర్ ఐ పెదలంక రాంబాబు,రెవెన్యూ,మండల పరిషత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు నిధులు విడుదల: వ్యవసాయాధికారి

నగరం, మేజర్‌న్యూస్: వరి పంట ఈనిన దశ, పూత, గింజ, పాలు పోసుకునే దశలో ఉన్నందున నీటి ఆవశ్యకత ప్రధానంగా ఉంటుందని, రైతులు నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని స్థానిక మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ధూళిపూడి రైతు సేవా కేంద్రం పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏఓ రమేష్‌బాబు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మాత్రమే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు. ఈ నెల 19వ తేదీన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం క్రింద రైతులకు నిధులు విడుదల చేస్తారన్నారు. అనంతరం క్షేత్ర సందర్శన చేసి రైతులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీనివాసరావు, కె. వంశీకృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకులు పి. స్వాతలక్ష్మి, నాగరమేష్, రైతులు పాల్గొన్నారు.



## ఫైలేరియాసిస్ నిర్మూలనకు రక్తపరీక్షలు

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఫైలేరియాసిస్ వ్యాధి నిర్మూలనకు ముందుగా బ్లడ్ టెస్ట్ లు పట్టణంలోని మంగళవారం రైలు పేట ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్య సిబ్బంది. ఫైలేరియాసిస్ రక్త పరీక్షలు మూడు సంవత్సరాలుగా ఈ ఏరియాలో చేస్తూ ఉన్నారు కొత్త కేసులు ఏమైనా వస్తాయేమో అని రైలు పేటలో రక్త పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది డాక్టర్ పి.కళ్యాణ్, ల్యాబ్ టెక్నీషియన్ కె.కిరణ్ కుమార్, పి.శేషు, సచివాలయం ఏఎన్ఎం లు, రాజ్యలక్ష్మి, జీవన్ కుమారి, ధనలక్ష్మి, శ్రీదేవి, స్వరాజ్యలక్ష్మి, రాజ్యలక్ష్మి, ఆనంద కుమారి, గ్లోరీ, పద్మ.

## పెట్రోల్ పోసుకుని మహిళ ఆత్మహత్యాయత్నం





బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది.పట్టణ మున్సిపాలిటీ వారు నిషేధిత క్యారీ బ్యాగులు ప్లాస్టిక్ గ్లాసులు కోసం మంగళవారం పలు షాపులు చెకింగ్ చేస్తుండగా ఒక షాపు యజమాని అయినా మహిళ పెట్రోల్ పోసుకుని ఒక్కసారిగా మున్సిపల్ ట్రాక్టర్ కిందకి దూరి నన్ను తొక్కించి చంపి మా సరుకును తీసుకెళ్లండి అంటూ పెద్దగా కేకలు వేసింది. వెంటనే స్పందించిన పోలీస్ వారు అక్కడకు చేరుకొని ఆమె చేతిలో నుంచి పెట్రోల్ బాటిల్ లాగేసి ఆమెని వారించారు. సందర్భం గా ఆమె మాట్లాడుతూ చెకింగ్ చేస్తున్న ప్రతి సారి మా షాప్ నే టార్గెట్ చేస్తున్నారని ఇప్పటికి 20 లక్షలు నష్టపోయామని ఆ మహిళ రోధిస్తూ తెలిపింది. చుట్టుపక్కల అన్ని ఊళ్ళల్లో ప్లాస్టిక్ గ్యారీ బ్యాగులు గ్లాసులో అమ్ముతు న్నారని మున్సిపాలిటీ వారు కావాలని మా షాపును టార్గెట్ చేశారని వాపోయింది. మున్సిపల్ సిబ్బంది మాట్లాడుతూ అక్టోబర్ రెండవ తేదీ నుంచి ప్లాస్టిక్ నిషేధం అమల్లో ఉందని షాపులపై దాడులు చేసి ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు గ్లాసులు చేస్తున్నామని వారు కలిపారు.



## పలు వార్డులు పరిశీలించిన కమిషనర్

బాపట్ల, మేజర్‌న్యూస్: కర్లపాలెం రోడ్డు, జి.బి.సి. రోడ్ ప్రాంతాల్లో పర్యటించారు. సాధారణ తనిఖీలలో భాగంగా ఆయన ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి స్థానిక సమస్యలు, పట్టణ పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా కు సంబంధించిన అంశాలు తదితర అంశాలను గురించి నేరుగా వారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.అలాగుననే పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు వార్డుల్లో వారు ప్రతిరోజూ నిర్వహిస్తున్న కార్యకలాపాలపై వివ రాలు అడిగి తెలుసుకున్నారు. పౌరులకు వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించేందుకు సమయపాలనతో విధులకు హాజరై, పారిశుద్ధ్యం నిర్వహణ విషయంలో అలసత్వం వహించకూడదని కమిషనర్ గారు ఆదే శించారు. తడి చెత్త,పొడి చెత్త, హానికర వ్యర్థాలుగా వేరు చేసిన తర్వాత మాత్రమే ప్రజల నుంచి సేకరించే విధంగా చూడాలన్నారు.



## పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మున్సిపల్ సిబ్బంది

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘం సిబ్బంది ప్లాస్టిక్ కవర్లు గ్లాసులు చెకింగ్ లో భాగంగా తనిఖీ నిర్వహిస్తున్నంగా మా విధులకు ఆటంకం కలిగించి మాపై దాడికి పాల్పడిన షాపు యజమాని పసుపులేటి శిరీషపై పట్టణ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేశారు.

## పంట నమోదే రైతుల రక్ష




వేటపాలెం మేజర్‌న్యూస్: వేటపాలెం మండలంలోని దేశాయిపేట, అక్కాయపాలెం రైతు సేవా కేంద్రాల పరిధిలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో సరిత మాట్లాడుతూ రైతులు రబీ సీజన్ పంటలను తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు.పంట నమోదు చేయించుకోని రైతులకు ఎరువులు, పంట నష్టపరిహారం, పంట బీమా వంటి సదుపాయాలు అందుబాటులో ఉండవని ఆమె తెలిపారు. అందువల్ల రైతులు సమయానికి పంట నమోదు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పి. వినయ్ కుమార్, శ్రావ్య, సౌజన్యతో పాటు రైతులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి బోల్తా పడిన అశోక్ లేలాండ్

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల శ్రీశైలం ఘాట్ రోడ్డు లో మంగళవారం ఉదయం ప్రమాదం జరిగింది. అశోక్ లేలాండ్ వాహనంలో విజయవాడ నుండి శ్రీశైలం వెళుతున్న క్రమంలోదోర్నాల సమీపంలోని పెద్ద మూల మలుపు రన్నింగ్.వద్ద అశోక్ లేలాండ్ వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. వాహనంలో ఉన్న వారిలో ఎనిమిది మందికి గాయాలు కావడంతో అటవీ శాఖ సిబ్బంది హుటాహుటిన అంబులెన్సులో దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి అక్కడ డాక్టర్ .చికిత్స అందిస్తున్నారు. ఎస్సై. వి. మహేష్ అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ అధికారులకు, రైతులకు ముఖాముఖి




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో బాపట్ల మండలం డి ఆర్ డి ఏ కార్యాలయం మీటింగ్ హాల్ నందు ప్రభుత్వ అధికారులకు రైతులకు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డ్వామా పీడీ ఏ. విజయలక్ష్మి మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి జిల్లా నీటి యాజమాన్య సంస్థ అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు వాటిలో ప్రధానంగా వ్యవసాయనీటి సంరక్షణ నీటి కుంటలు సామాజిక అటవీ పెంపకాల ద్వారా పర్యావరణాన్ని అభివృద్ధి చేస్తూ వాతావరణ కాలుష్యాన్ని తగ్గిస్తూ వ్యవసాయంలో ఆధునిక పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు రైతులకు చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఉపాధిహామీ జాబ్ కార్డులు లేని వారిని గుర్తించి విస్తృతంగా కార్డులను చేర్పించడం జరుగుతుందని తెలిపారు 4 లక్షల కార్డులు ఉండగా వాటిలో 80% వీకేవైసీలు పూర్తిచేసి రాష్ట్రంలో నాలుగో స్థానంలో నిలిచామని తెలిపారు వీటి ద్వారా రైతులకు పంట కాలువల త్రవ్వకాలకు కృషి చేయడం జరుగుతుంది అని తెలిపారు. జిల్లా సూక్ష్మ నీటి సాగు పథకం ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ బి.వి రమణ మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో బిందు మరియు తుంపర్ల సేద్యం ద్వారా నీటిని ఆదా చేస్తూ పంటలకు సమృద్ధిగా నీటిని అందిస్తూ పంటల మార్పిడి నేలపరీక్షలు ఆర్గానిక్ పద్ధతులు వంటి శాస్త్రీయ విధానాల్లో పంట ఉత్పత్తులు పెంచడంలో చాలా సహాయపడుతుం దని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుండి రైతులు, డిఆర్డిఏ ఏపీఎం సురేష్ ఏపీఎంఐపి ఇంజనీర్ రవితేజ, ఏపీవో బాబు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్లు ఎన్ శ్రీలత వి భగవాన్ దాస్, గిరిజన నాయకులు దేవరకొండ రాము ఇండియన్ లేబర్ లైన్ ప్రతినిధి ఏ కిరణ్ కుమార్, చక్రవర్తి, దేవరపల్లి అబ్రహం తదితరులు పాల్గొన్నారు.




## హాజీపురం సచివాలయంలో స్వామిత్ర గ్రామసభ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం సచివాలయంలో గ్రామ సర్పంచ్ ఎర్రం రెడ్డి రామసుబ్బమ్మ అధ్యక్షతన స్వామిత్ర ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగినది. స్వామిత్ర గ్రామసభలో ముఖ్య ఉద్దేశం గ్రామ కంఠం భూములు అసైన్ ల్యాండ్స్ సెటిల్మెంట్ పట్టాలు గల భూములలో ఇల్లు నిర్మించుకొని ఉంటున్న లబ్ధిదారులకు వారి స్థలం డ్రోన్ కెమెరా ద్వారా స్థలం కొలతలు గుర్తించి వారికి పట్టా ఇవ్వటం జరుగుచున్నది. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ ఎంపీడీవో, హాజీపురం, పిఎస్ వేములపాడు పీఎస్, హాజీపురం సచివాలయ సిబ్బంది, వీఆర్వో ఝాన్సీ ఏఈఓ గాయత్రి, హాజీపురం గ్రామ తెలుగుదేశం నాయకులు గాయం తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి ,గాయం సుబ్బారెడ్డి, గాయం సుధాకర్ రెడ్డి, ఎర్రం రెడ్డి తిరుపతిరెడ్డి, గాయం వెంకటేశ్వర్లు, జల్ది ఏసుదాస్, ఉస్తేల సురేష్, వేల్పుల వీరనారాయణ, కాశిరెడ్డి, దుగ్గిరాల శ్రీనివాసులు, తుమ్మల మాలకొండయ్య, కమల్, మహిళా సోదరీమణులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## రిఫ్రెషర్ టీచ్ టూల్ ట్రైనింగ్

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల మండలం నందు రెండు రోజులు రిఫ్రెషర్ టీచ్ టూల్ ట్రైనింగ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల దోర్నాల నందు జరుగుతుంది. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కు కోర్సు డైరెక్టర్లుగా మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్, మాస్టర్ ట్రైనర్లుగా షేక్ రహమత్, డుమావత్ బాలకృష్ణ నాయక్, మండలంలోని టీచ్ టూల్ అబ్జర్వర్స్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్ మాట్లాడుతూ టీచ్ టూల్ ప్రోగ్రాం ద్వారా ఉపాధ్యాయులు భోదన నైపుణ్యాలు పెంపొందించుకొని విద్యార్థులకు మంచి బోధన అందించవలసినదిగా కోరారు. అలాగే టీచ్ టూల్ అబ్జర్వర్స అందరూ తరగతి గది పరిశీలన చక్కగా చేసి, మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి.మస్తాన్ నాయక్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.శ్యామ్ ప్రసన్నతాంజలి, ఆర్పీలు షేక్. రెహమత్, బాలకృష్ణ నాయక్, అబ్జర్వేర్స్ అందరూ పాల్గొన్నారు.



## గ్రంథాలయంలో చిత్రలేఖన పోటీలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్ర మైన భట్టిప్రోలులోని శ్రీ మాటూరు రామారావు శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం 5వ రోజు చిత్రలేఖనం పోటీలను నిర్వహించినారు. ఈ చిత్రలేఖనం పోటీలలో వివిధ పాఠశాలకు చెందిన 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు రబియా అఫ్రీన్ హాజరై మాట్లాడుతూ చిత్రలేఖనం అనేది మనసులోని భావాలను రంగుల రూపంలో ప్రపంచానికి సూపించే కళ ఒక చిత్రం వెయ్యి మాటలకు సమానం ప్రతి చిత్రంలో ఒక కథ ఉంటుందని చిత్రకారుడు తన కలాన్ని రంగులతో మాట్లాడిస్తాడని చిత్రలేఖనం అనేది హృదయంతో మాట్లాడే భాష అని విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయమునకు వచ్చి విజ్ఞానమును పెంపొందించుకోవాలని గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకుని పుస్తకాలను తీసుకువెళ్లి చదువుకునే అలవాటును పెంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయ అధికారి కలపాల సుభాష్ చంద్రబోస్ పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల ప్రచారం




గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నేత ఆవులయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును వెంటనే ప్రారంభించాలని ఉచిత ఇసుక విధానం తక్షణమే అమలు చేయాలని సగిలేరు ప్రాంతంలో లభ్యమవుతున్న ఎర్ర ఇసుకను ఉచితంగా సరఫరా చేయడానికి ప్రభుత్వం సహకరించాలని డిమాండ్ చేశారు. ఆవులయ్య విమర్శిస్తూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చి, గెలిచిన తర్వాత ఆ హామీలను విస్మరించిందని అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తాడేపల్లి సభలో భవన నిర్మాణ కార్మికుల బోర్డు ను ప్రారంభిస్తామని, బోర్డుకు కోటి రూపాయలు విరాళం ఇస్తానని ఎన్నికల సమయంలో ప్రకటించినప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విషయంపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. భవన నిర్మాణ కార్మికులు హెచ్చరిస్తూ వారి సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఈ నెల 20వ తేదీ మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని ప్రకటించారు.




## దళిత మైనార్టీ గిరిజనులపై దాడులను అరికట్టాలి: సిపిఐ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సిపిఐ జాతీయ పార్టీ పిలుపులో భాగంగా మంగళవారం దేశంలో ప్రజలకు సామాజిక న్యాయం కరువైందని, దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నారని, జన గణనలో కులగణన చేపట్టాలని, దళిత గిరిజన మైనారిటీ వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, ముత్తిరెడ్డి శ్రీనివాసు, మామిడి బత్తుల వెంకటేశ్వర్లు, గోపిరాజు, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# విజన్ బిల్డింగ్‌పై సమీక్ష సమావేశం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ ఆవరణంలోని సమావేశ హాలు నందు జాలాది ధనలక్ష్మి అధ్యక్షతన భట్టిప్రోలు మండల సమైక్య ఈసీ సభ్యులు కార్యనిర్వాహక సభ్యులు విజన్ బిల్డింగ్ మోడల్ విలేజ్ ఆదర్శ గ్రామముపై మూడు రోజులు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించటం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 40 మంది ఈసీ సభ్యులు నాలుగు టీములుగా విభజించి మొదట టీం వారికి ఆరోగ్య విద్య అంశాలు రెండవ టీం వారికి వ్యవసాయం సామాజిక భద్రత మూడవ టీం వారికి ఆస్తుల సృష్టి ప్రవర్తనలో మార్పు నాలుగో టీం వారికి సుస్థిర జీవనోపాధి సామర్థ్యం పెంపుపై అంశాలను నాలుగు టీములకి లక్ష్యంగా ఇచ్చి ఒక ఆదర్శ గ్రామానికి మౌలిక వసతులు మరియు సదుపాయాలు ఏమేమి ఉంటే దాన్ని ఆదర్శ గ్రామం అంటారు. అందరు మధ్యలో గ్రూపుల వారీగా చర్చలు జరిపి ఆదర్శ గ్రామాలకు ఉండవలసిన లక్షణాలు ప్రతి ఒక్కరికి అవగాహన ఉండేలా ఏపిఎం శ్రీమన్నారాయణ అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమములో మండల సమైక్య కోశాధికారి కట్టాజ్యోతి సీసీలు నరేంద్ర, అనూక్,రజనీకుమారి,ఎంఎస్సీ శిరీష,ఎం ఎస్ ఇ సి సభ్యులు యానిమేటర్లో పాల్గొన్నారు.

# తూమాడులో ఉపాధి హామీ పనులపై గ్రామసభ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 2025-2026 సంవత్సరానికి సంబంధించి మహాత్మా జాతీయ ఉపాధి హామీ పనులు భాగంగా గ్రామాల్లో కొత్త పనులపై గుర్తించడం కోసం గ్రామసభలు ఏర్పాటు చేస్తూ నట్లు ఎనర్జీ ఎస్ ఏపీఓ జోష్ణ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని తూమాడు గ్రామంలో ఉపాధి హామీ పనులపై గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభ ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి మౌనిక ఆధ్వర్యంలో చేపట్టారు ఈ సందర్భంగా గ్రామాల్లో కొత్త పనులు గుర్తించడం కోసం గ్రామ అభివృద్ధికి కావలసిన పనులే గుర్తిస్తారని ఉపయోగపడే పనుల కోసమే ఈ గ్రామ సభ ముఖ్య ఉద్దేశం అని ఏపీవో పేర్కొన్నారు. ఆ గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు తోక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చేసే పని ప్రజలకు ఉపయోగపడే పని మాత్రమే చేయాలని మరోసారి గుర్తించారు. ఈ గ్రామ సభలో పంచాయితీ సర్పంచ్ వాకా నారాయణరెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ టెక్నికల్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## నూతన భవనంలోకి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఖాతాదారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ప్రభుత్వ రంగ బ్యాంకులలో అత్యధికంగా డిపాజిట్ల పై వడ్డీ చెల్లించేది ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బాంక్ మాత్రమేనని గ్రామీణ బాంక్ చైర్మన్ కె.ప్రమోదకుమార్ రెడ్డి అన్నారుమండల కేంద్రం కర్లపాలెంలో నూతన భవనము, జ్యోతి ప్రజ్వలన , లాకర్,నగదు,మేనేజర్ కౌంటర్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రమోద కుమార్ రెడ్డి మాట్లాడుతూ చిన్న సన్నకారు రైతులు,డ్వాక్రా మహిళలు, రైతులకు సకాలంలో రుణాలు ఇస్తూ ఖాతాదారుల అభివృద్ధి గ్రామీణ బాంక్ పాటు పడుతుందన్నారు. 2001 లో ప్రారంభమైన కర్లపాలెం శాఖ ప్రస్తుతం 100 కోట్లు వ్యాపారంకు చేరుకుందన్నారు. కర్లపాలెం బాంక్ లో పనిచేసిన విశ్రాంత బాంక్ మేనేజర్ లు వెంకన్న చౌదరి,విద్యా సాగర్,ముద్దుల సత్యనారాయణ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ చిరుమామిళ్ల శ్రీనివాస్,మేనేజర్ ఆర్.అన్బరసన్, యూనియన్ బాంక్ మేనేజర్ మానస,యూనియన్ బాంక్ ఆఫీసర్స్ జనరల్ సెక్రటరీ మెండు మహేంద్ర భాస్కరరావు ,మంతెన సత్యనారాయణ రాజు,ఏ పి ఎం శ్రీనివాసు, డ్వాక్రా మహిళలు,ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల సమీపంలో గంజాయి విక్రయిస్తే చర్యలు

సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి విద్యాసంస్థల సమీపంలో ఉన్న దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా పోలీసు అధికారులు విద్యాసంస్థల సమీపంలో గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం గడిచిన 5 నెలల కాలంలో సి ఓ టీ ఏ చట్టం ప్రకారం 1558 మందిపై కేసులు నమోదు విద్యాసంస్థల సమీపంలో గంజాయి, ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లాలోని పోలీసు అధికారులు తమ పరిధిలో ఉన్న విద్యాసంస్థల సమీపంలో 100 మీటర్ల పరిధిలో ఉన్న దుకాణాలు, బడ్డీకొట్లలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాసంస్థలకు 100 మీటర్ల దూరంలో ఉన్న





దుకాణాలలో గంజాయి, సిగరెట్లు, పాన్, గుట్కా వంటి ఇతర పొగాకు ఉత్పత్తులు విక్రయించరాదనే నిబంధన ఉందన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలల సమీపంలోని దుకాణాలను సంబంధిత పోలీసు అధికారులు ముమ్మరంగా తనిఖీ చేశారన్నారు. నిబంధనలను ఉల్లంఘించి పొగాకు ఉత్పత్తులు, పాన్, గుట్కా వంటి వాటిని విక్రయిస్తున్న 80 మందిపై చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. గడిచిన 5 నెలల నుండి 1558 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్తుపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, ఆ లక్ష్య సాధన కోసం కృషి చేసే క్రమంలో విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా జాగ్రత్తపడాల్సిన అవసరం ఉందన్నారు. యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే గంజాయి వంటి మత్తుపదార్థాలు, పొగాకు ఉత్పత్తుల నిల్వలు కలిగి ఉన్నవారు లేదా అక్రమంగా వాటిని విక్రయిస్తున్న వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల విక్రయం, నిల్వ, రవాణా చేస్తే వారిపై ఎన్ డి పి యస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం గ్రంథాలయంలో 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు సీనియర్ అండ్ జూనియర్ విభాగాలుగా ఏర్పాటు చేసి నిర్వహించారు. అలాగే మ్యూజికల్ చైర్స్ గేమ్స్ డస్టర్ గేమ్స్ బాలికలకు స్కిప్పింగ్ గేమ్స్ జరపడం జరిగినది. ఈ కార్యక్రమాలకు వివిధ పాఠశాలల నుండి 45 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలోని గ్రంథపాలకుడు పి.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గ్రంథాలయంలో వివిధ పాఠశాలల బాలికలకు ముగ్గుల పోటీలు అలాగే వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్, పోటీకార్యక్రమం గ్రంథాలయంలో జరుపబడును. ప్రధానోపాధ్యాయులు అందరూ ముగ్గుల పోటీలకు క్విజ్ పోటీలకు తమ పాఠశాలలో నుండి విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించి గ్రూపులుగా ఏర్పాటు చేసి పంపవలసినదిగా కోరుతున్నాము.



## మన్నేటికోట, ఆత్మకూరు గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

ఉలవపాడు మేజర్‌న్యూస్: మండలంలోని మన్నేటి కోట, ఆత్మకూరు గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డివి జయకుమార్ మాట్లాడుతూ రబీ సీజన్‌కు సంబందిం చిన పంటల సాగుకు అవసరం మేరకు అన్ని రైతుసేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంటుందని ఆయన చెప్పారు. పంటలకు సంబందించిన సలహాలు సూచనలకు వ్యవసాయ శాఖ ఎప్పుడు అందు బాటులో ఉంటుందని, రైతులు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ కులు అజయ్, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరాలి: టిడిపి



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రతి కుటుంబానికీ చేరేలా కుటుంబ సాధికార సభ్యులు పని చేయాలని పార్టీ నాయకులు సూచించారు. మంగళవారం మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మార్నేని రామకృష్ణ ఆధ్వర్యంలో కుటుంబ సాధికార సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహరావు, టిడిపి మండలం మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఇంటికి టిడిపి ప్రభుత్వ మేలే చేరాలి కుటుంబ సాధికార సభ్యులే మా ముందస్తు బాటసార్లు అని తెలిపారు. గ్రామ సమస్యలు, లబ్ధిదారుల వివరాలు ప్రతి సభ్యుడు ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంటిలో పార్టీపై నమ్మకం పెరిగేలా కుటుంబ సాధికార కార్యక్రమాన్ని చురుకుగా అమలు చేయాలి అని పేర్కొన్నారు. టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మార్నేని రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామంలోని ప్రతి ఇంటికి చేరుకోవడం మా బాధ్యత. ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి కార్యక్రమం ప్రజలకు చేరే వరకు శ్రామికుడిలా, సైనికుడిలా పని చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మార్నేని రామకృష్ణ, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గోళ్ళ వీరబాబు, జింక మధు, బండారు రాజా, మన్నం సాయి, చీమలదిన్నె రవీంద్రబాబు, వేమూరి నవీన్‌కుమార్, కందుల పిచ్చిరెడ్డి, బోడా ఆంజనేయులు, కామినేని మాల్యాద్రి, పత్తిపాటి నరసింహరావు, రాచపూడి యాకోబు, చెన్నుపల్లి రవణయ్య తదితరులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాల నివారణపై అవగాహన

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మత్తుపదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు అమృతలూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ నాంచారమ్మ తెలిపారు.మంగళవారం సిడిపిఓ లక్ష్మీదేవి ఆదేశాలతో పెదపూడి హైస్కూల్ లోని విద్యార్థులకు మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే నష్టాలపై సూపర్వైజర్ నాంచారమ్మ అవగాహన కల్పించారు.గంజాయి ఇతర మత్తు పదార్థాలు సమాజంపై దుష్ప్రభావం చూపుతుందన్నారు.ఎవరైనా మత్తు పదార్థాలు వాడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించి పోలీసు సిబ్బందికి సహకరించాలన్నారు.గ్రామాలలో మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా ప్రజలు,యువకులు బాధ్యత తీసుకోవాలన్నారు.ముందుగా హైస్కూల్లో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కామేశ్వరి,జ్యోతి, శ్యామల, సమాధానం,ఎం.ఎస్.కె రత్న మంజరి,విద్యార్థులు పాల్గొన్నారు.




## పశుదాణా పంపిణీలో సొసైటీ ఛైర్మన్

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వం లోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందించడం లక్ష్యంగా పరిపాలన అందిస్తున్నట్లు మండల పిఏసీఎస్ ఛైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఉప్పలపాడు రైతుసేవా కేంద్రంలో ప్రభుత్వం సబ్సిడీపై పశుపోషకులకు అందిస్తున్న పశువుల దాణాను రైతులకు పంపిణీచేశారు.

## అన్నదాత సుఖీభవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఉగ్ర



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో ఎల్లిగండ్లలో బుధవారం కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి పర్యటించనున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు కేలం ఇంద్రగోపాల్ రెడ్డి తెలిపారు మంగళవారం స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు మొదట ఎంపీడీవో కార్యాలయం నిర్వహించే మండల సమావేశంలో పాల్గొంటారని ఆయన అన్నారు. అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జరుగు అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు సంబంధిత తెలుగుదేశం హోదాలో ఉన్న కార్యకర్తలు అన్నదాత సుఖీభవ పథకాన్ని లబ్ది పొందే రైతులందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన అన్నారు. అనంతరం ఆయన సమావేశం జరుగు స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట కనిగిరి వ్యవసాయ అధికారి జేనీలుద్దీన్, మండల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.




## పెరిదేపి, ముప్పరాజుపాలెం గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

కొండపి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెరిదేపి, ముప్పరాజుపాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి మాల్యాద్రి అధ్యక్షత వహించి కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని రైతులకు వివరించారు కార్యక్రమంలో భాగంగా రైతులతో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పియం కిసాన్ పథకం క్రింద బుధవారం రూ.7వేలు చొప్పున కొండపి మండల పరిధిలోని 5333 మందికి రైతులకు గాను 37,331,000 రూపాయలు రైతుల ఖాతాలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదగా జమ చేయడం జరుగుతుందన్నారు. నియజకవర్గ స్థాయిలో మర్రిపూడి మండలంలో బుధవారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రివర్యులు డా.శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామి ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. కొండపి మండల పరిధిలోని నాయకులు, రైతులు సోదరులు అందరు కూడా పాల్గొనవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ పి.కుమార్, విఎఎ పవిత్ర, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందించాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు సిబ్బంది కృషి చేయాలని విద్యుత్ శాఖ ఈఈ పాలగిరి శ్రీనివాసులు కోరారు. ముండ్లమూరులోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో సిబ్బందితో మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఈ మాట్లాడుతూ గ్రామాల్లో వినియోగదారులకు సమస్యలు ఉంటే వాటిని తెలుసుకొని పరిష్కరించాలని ఆయన కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సిబ్బంది రెయిన్‌బో కష్టపడి పనిచేసే వినియోగదారులకు ఇబ్బంది లేకుండా చేశారని అన్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది చేసిన సేవలను ఆయన అభినందించారు. అదేవిధంగా గ్రామాల్లో పెండింగ్ బకాయిల వసూళ్లపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ అంకమ్మరావు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## పన్నులు నూరు శాతం వసూలు చేయాలి

**- కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి -**



కనిగిరి, మేజర్‌న్యూస్: పురపాలకసంఘం పరిధిలో ఇంటి పన్ను, ఖాళీ స్థలం, నీటి కుళాయిల పన్నులు నూరుశాతం వసూలు చేయాలని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పురపాకసంఘం కార్యాలయంలో రెవెన్యూ, ఇంజనీరింగ్ సిబ్బందికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అధిక మొత్తంలో ఉన్న ఇంటి పన్నులు బకాయి ఉన్నవారిని గుర్తించి పన్నులు వసూలు చేయాలన్నారు. నూతనంగా నిర్మించిన గృహాలను గుర్తించి వెంటనే పన్నులు వేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సిబ్బందికి తెలిపారు. హెచ్చు మొత్తంలో నీటి పన్ను బకాయులు చెల్లించని గృహాలను గుర్తించి కనెక్షన్ తొలగించాలన్నారు. మునిసిపల్ అనుమతి లేకుండా అక్రమంగా తీసుకున్న కుళాయిలను గుర్తించి వారికి వెంటనే నోటీసులు ఇచ్చి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వార్డులలో నీటి సరఫరా, రోజువారి నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని,వీధి దీపాలు తదితర అంశాలపై సచివాలయ పరిధిలోని ప్రాంతాలను క్రమం తప్పకుండా కార్యదర్శులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో మేనేజర్ ఐ.ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్ కోటేశ్వరరావు, ఆర్ఐ ప్రదీప్, మునిసిపల్ సిబ్బంది వెంకటేష్, కొండయ్య, సుబ్రమణ్యం, సచివాలయ అడ్మిన్లు, ఎమినిటి కార్యదర్శులు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నును ఆన్లైన్లో చెల్లించడం సులభం: ఎంపీడీవో



పంగులూరు, మేజర్‌న్యూస్: సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పంచాయతీ ఇంటి పన్నులను ఆన్లైన్లో సులభంగా చెల్లించవచ్చని ఎంపీడీవో స్వరూప రాణి అన్నారు. మంగళవారం మండలంలోని ముప్పవరం గ్రామ పంచాయితీ నందు హౌస్ ట్యాక్స్ కలెక్షన్ ను ఆన్లైన్ క్యూఆర్ కోడ్ ద్వారా ఏ విధముగా చెల్లింపులు చేయాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ప్రజలు ఫోన్ పే ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి తమ గ్రామ పంచాయతీ మరియు అసెస్మెంట్ నెంబర్ తో కేవలం నిమిషాల వ్యవధిలో ఇంటి పన్నును చెల్లించవచ్చు తెలిపారు. మండలములోని ప్రజలందరూ ఇంటి పన్ను చెల్లించి గ్రామ పంచాయతీల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎంపీడీవో కె.స్వరూపరాణి తెలిపారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ యం.పి.డి.ఓ కె.సుమంత్, పంచాయితీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక గ్రంథాలయంలో '58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా 5వరోజు కస్తూర్బా జూనియర్ కళాశాలలో గ్రంథపాలకుడు ఆళ్ల భాస్కర రావు ఆధ్వర్యంలో కస్తూర్బా జూనియర్ కళాశాల విద్యార్థినిలకు సాయి వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీ, కుర్చీల ఆట, డ్రాయింగ్ పోటీ, తదితర పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కస్తూర్బా జూనియర్ కళాశాల ఇంచార్జి కరస్పాండెంట్ కొండమ్మ ,డ్రిల్ మాస్టర్ జోత్స్న, టీచర్స్, సాయి వికాస్ స్కూలు టీచర్స్ ధనలక్ష్మి, రజిత, అనిత, సులామితి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# ఘనంగా ఫొటో, వీడియోగ్రాఫర్లు వనభోజన మహోత్సవం

### సీనియర్ ఫొటో, వీడియోగ్రాఫర్లకు ఘన సన్మానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: కార్తీక మాసం సందర్భంగా ఈ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఒంగోలు వారి వనభోజన కార్యక్రమం కొత్తపట్నం అమరా గార్డెన్స్ లో ఘనంగా జరిగింది ముందుగా తాగురే గారి చిత్రపటానికి పూలమాలతో అసోసియేషన్ కార్యవర్గం వారిని కొనియడం జరిగింది. ఈ కెమెరా ఈరోజు మనిషి ప్రతిబింబాన్ని రోజువారి జరిగే అన్ని రకాల కార్యక్రమాల్ని కెమెరా మాత్రమే చూపించగలదు సమాజంలో ఫోటో గ్రూపు వృత్తి చాలా విలువలతోటి చాలా కష్టం తోటి కూడుకున్నది అని సీనియర్ కెమెరామెన్ ఉదయ్ వీడియో హరి బాబు గారు తెలిపారు. అసోసియేషన్ సభ్యులు విచ్చేసి ఆకృతి ప్రింటెక్ విజయవాడ కలర్



ల్యాబ్ వారి ఫోటో ఆల్బమ్స్ నూతన విధానాల్ని అదేవిధంగా ఇండియా పోస్ట్ వారు గ్రూప్ ఇన్సూరెన్స్ పథకాన్ని ఉపయోగించుకున్నారు. కోఆర్డినేటర్ ఇండియా పోస్ట్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని వంశీకృష్ణ దగ్గరుండి పర్యవేక్షించారు. తదుపరి సాంస్కృతి కార్యక్రమాలు సీనియర్ల అనుభవాలు కెమెరాల్లో నూతన పద్ధతులు వాటిని ఏ విధంగా ఉపయోగించు కోవాలి, కెమెరా ధరలు 50 వేల నుండి 10లక్షల వారికి వివాహాలకు ఉపయోగించడం జరుగుతుంది. ఒకప్పుడు 800 రూపాయల వీడియోగ్రఫీ నుంచి ఎనిమిది లక్షల రూపాయల వరకు వివాహ కార్యక్రమాలు గాని ఫంక్షన్లకు గాని ఖర్చుపెట్టే స్థాయికి ఫోటోగ్రఫీ ఎదగటం గొప్ప పరిణామమని జెమిని శ్రీనివాస్ తెలిపారు. సభ్యులం దరికీ క్రమశిక్షణతో ఉండి విజయవాడ ఆకృతి ప్రింట్ కలర్ ల్యాబ్ వారు ఏర్పాటు చేసిన విందుని స్వీకరించి ఫోటోగ్రఫీ కుటుంబం యొక్క ఐక్యతను చాటుటం చాలా సంతోషంగా ఉందని ప్రెసిడెంట్ దగ్గుమాటి వెంకటరావు సెక్రటరీ శేఖర్, ట్రెజరర్ రసూల్ తెలిపారు. సీనియర్ ఫోటోగ్రాఫర్స్ కి 15 మందికి దృశ్యాలువాతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేసిన సభ్యులందరికీ వైస్ ప్రెసిడెంట్ ఉప్పుటూరు చంద్రశేఖర్ తెలిపారు. ఎప్పుడు ప్రోత్సాహం అందిస్తున్నటువంటి పాత్రికేయ మిత్రులకు సెవెన్ స్టూడియో ప్రదీప్ అభినందనలు తెలియజేశారు.

# డిప్లమా బిటెక్ విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన

మార్కాపురం, మేజర్‌న్యూస్: జార్జి ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో మొదటి సంవత్సరం బిటెక్ మరియు డిప్లమా విద్యార్థులకు మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం స్థానిక డాక్టర్. శ్యామ్యూల్ జార్జ్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల లో మంగళవారం మొదటి సంవత్సరం బిటెక్ మరియు డిప్లమా విద్యార్థులకు మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్ వారి ఎంపవర్ కార్యక్రమ నిర్వాహకులు ప్రముఖ మానసిక ఆరోగ్య నిపుణులు సాంబశివ రెడ్డి విచ్చేసి కమ్యూనికేషన్ టైం మేనేజ్మెంట్ పబ్లిక్ స్పీకింగ్, సెల్ఫ్ మేనేజ్మెంట్ తదితర అంశాలపై



విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక శాస్త్ర ప్రకారం ఎవరైనా వెయ్యి గంటలు ఒక అంశం మీద ఏకాగ్రత సాధిస్తే వారు ఆ అంశంపై పట్టు సాధించి నిపుణతను పొందుతారని 24 గంటల సమయంలో సుమారు 5 గంటల సమయము మన యొక్క నిపుణతను పెంపొందించుకోవడానికి అందుబాటులో ఉంటుందని తద్వారా ఏదైనా ఒక నైపుణ్యాన్ని సంపాదించుకోవడానికి సమయం ఉంటుందని విద్యార్థులు ఈ విషయంలో ఈ సమయాన్ని వృధా చేస్తే ఆ నైపుణ్యాలను నేర్చుకోలేరని కనుక సమయ పాలనను విద్యార్థి దశలోనే పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ,డీన్ అకాడమిక్స్, ఫస్ట్ ఇయర్ అసిస్టెంట్ డీన్,వివిధ విభాగాధిపతులు మరియు ఫస్ట్ బీటెక్, డిప్లమా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో శివయ్యకు మాస శివరాత్రి పూజలు

త్రిపురాంతకం మేజర్ న్యూస్: జిల్లాలోని పుణ్యక్షేత్రమైన శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామివారి కి కార్తీకమాసంలో మాస శివరాత్రి పూజలు శాస్త్రోక్తంగా వేద పండితులచే మేళ తాళాలతో వైభవంగా పూజలు జరిగాయి ఈ మాస శివరాత్రి పూజలను. ఆలయ ప్రధాన అర్చకులు ధూపాటి విశ్వం నారాయణ శర్మ శివపార్వతులకు మహాన్యాస పూర్వక అభిషేకములు నిర్వహించారు స్వామివారిని దర్శించ వచ్చినభక్తులకు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి అనిల్ కుమార్ దేవస్థానం సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శించుకునే వారికి సౌకర్యాన్ని కల్పించారు. స్వామివారికి మంగళవారం తెల్లవారుజామునుండే గణపతి



పూజతో ప్రారంభం చేసి విధూదితో పంచామృతాలతో శివయ్యకు అభిషేకం చేశారుశివపార్వతు లకు పట్టు వస్త్రము ధరింపజేసి మారేడు బిల్వపత్రాలతో పూలమాలలతో అద్భుతంగా అలంకరింపజేశారు, సంవత్సరానికి ఓసారి మహాశివరాత్రి వస్తుంది కానీ నెల కు ఒకసారి మాస శివరాత్రి వస్తుంది. అందులో కార్తీకమాసంలో వచ్చిన మహాశివరాత్రికి ప్రత్యేకంగా శివ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి దర్శించుకుంటారు ఈరోజు మనసులో తమ కోరికలు సంకల్పం చేసుకు ని మనసారా శివయ్యను భక్తిశ్రద్ధలతో తమ కోరికలు నెరవేర్చాలని కోరిక తప్పనిసరిగా నెరవేరుతాయని పూర్వం నుండి స్వామిని కొ లిచేవారు భక్తులు పురాణ శాస్త్రవేత్తలు చెప్పుకుంటారు ఈ క్రమంలోనే స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకుంటారు అందుకోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చి ప్రత్యేకంగా పూజ నిర్వహించి దర్శించుకోవడం గొప్ప విశేషం.



## ఘనంగా విశ్వ కళా భారతి వార్షికోత్సవం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 24 బీజాక్షరాలు గల గాయత్రి మహా మంత్రం అత్యంత మహా మహిమాన్విత మైనదని అష్టావధాని ఇలపావులూరి శేష శ్రీధర శర్మ పేర్కొన్నారు. ఒంగోలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విశ్వ కళా భారతి సంస్థ అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరిగిన సంస్థ 24వ వార్షికోత్సవ సభ భాగవత పద్యాల ఆలాపనతో రంగస్థలం కళాకారులు మర్తాటి ఈశ్వరి గోపాల్ రావు రంగస్థల పద్యాలాపనతో ఇలపావులూరి శేష శ్రీధర్ శర్మ గాయత్రి నామ వైభవ వివరణతో ప్రేక్షకులకు జ్ఞానానందాన్ని కలుగ చేసింది. శేష శ్రీధర్‌శర్మ గాయత్రి మంత్ర జపం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, గాయత్రిని విశ్వామిత్రుడు ఎలా దర్శించగలిగాడు, గాయత్రి 24 తత్వాలు వాటి ప్రయోజనాలు వంటి ఎన్నో అంశాలను వివరించారు.

## దొంగకు గ్రామస్తులు దేహశుద్ధి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్:దొంగను పట్టుకొని దేహ శుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన సంఘటన వేంపాడులో మంగళవారం చోటుచేసుకుంది. ఆ గ్రామంలోని ఎస్సీ కాలనీలో దొంగతనం చేయడానికి ప్రయత్నించిన యువకుడిని పట్టుకొని గ్రామస్తులు పోలీసులు అప్పగించారు. మద్దిపాడు మండలం గడియాపాడికి చెందిన యువకుడు దొంగతనం చేయడానికి ప్రయత్నించాడు. ఆయువకుడ్ని కాలనీవాసులు పట్టుకొని పోలీసులకు సమాచారం అందించారు ఏఎస్ఐ పవన్‌కుమార్ ఆ యువకుడ్ని పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లారు.

# సతీష్‌కుమార్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి



కొండపి, మేజర్‌న్యూస్: అనంతపురం జిల్లా, పత్తికొండకు చెందిన కుమ్మర కులస్థుడు పోలీసుశాఖలో సిఐగా పనిచేస్తున్న సతీష్ అనే వ్యక్తిని అతి కిరాతకంగా రాడ్డుతో తలపై కొట్టి, పక్కటెముకలు విరిగేలా కొట్టి చంపి రైలు పట్టాల పక్కన పడేసి, రైలు ప్రమాదంలా సృష్టించిన ఘటనపై కుటుంబ సభ్యులకు, రాష్ట్రంలో ఉన్న 16 లక్షలకు పైగా ఉన్న కుమ్మర్లకు పలు అనుమానాలు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ కుమ్మర యువసేన రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షులు పూర్ణ ప్రజాపతి అన్నారు. మృతుడు సతీష్ కుమార్ పోయిన ప్రభుత్వం హయాంలో తిరుమల, తిరుపతి దేవస్థానం నందు విజిలెన్స్ విభాగంలో విధులు నిర్వహించేటప్పుడు, అక్కడ పరకామణిలో జరుగుతున్న అవినీతిపై అప్పటి రాజకీయ నాయకులపై పిర్యాదు చేయటంతో సతీష్ పైన కక్ష్య పెంచుకున్న రాజకీయ నాయకులు, ఇప్పుడు ఆ కేసు ముగింపు దశలో ఉండగా ప్రధాన సాక్షి అయిన సతీష్ రైలు పట్టాలపై అనుమానాస్పదంగా శవమై పడి ఉండటం పలు అనుమానాలకు తావు ఇస్తుందని పూర్ణ ప్రజాపతి తెలిపారు. ఇందులో భాగంగా ఈ 19 వ తేది, బుధవారం ఉదయం 10 గంటలకు, మంగళగిరిలోని డిజిపి కార్యాలయంలో మన కుల బంధువు, మృతుడు సతీష్ కుమార్ అనుమానాస్పద మృతి పై సమగ్ర విచారణ చేపట్టి, మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితులను వెంటనే అరెస్టు చేసి న్యాయాన్ని కాపాడాలని వినతిపత్రం అందచేయాలని ఆంధ్రప్రదేశ్ కుమ్మర యువసేన రాష్ట్ర కార్యవర్గం నిర్ణయం తీసుకోవటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రములోని నలు మూలల నుంచి కుమ్మర కులా అభిమానులు పెద్ద ఎత్తున విజయవాడ డీజీపీ కార్యాలయం దగ్గరకు బుధవారం ఉదయం పది గంటలకు చేరుకోవాలని, అక్కడ నుండి ర్యాలీగా వెళ్లి డీజీపీని కలిసి వినతిపత్రం అందచేస్తామని రాష్ట్ర కుమ్మర్లకు పిలుపు నివ్వటం జరిగిందని పత్రిక ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.సి.హెచ్ సుబ్బయ్య, ఆముదాలపల్లి గంగాధర్,రాజవరపు బ్రహ్మానందం, ఇజ్జగిరి పెద్ద కాశయ్య, పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలు వాడితే సమాచారం అందించాలి

చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మత్తు పదార్థాలను ఎవరైనా వాడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని చుండూరు ఐసిడిఎస్ సెక్టర్ సూపర్వైజర్ శకుంతల అన్నారు.మంగళవారం సిడిపిఓ లక్ష్మీదేవి ఆదేశాల మేరకు చుండూరు హైస్కూల్లోనే విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై సూపర్వైజర్ శకుంతల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా శకుంతల మాట్లాడుతూ మత్తు పదార్థాలకు విద్యార్థులు యువత ఆకర్షితులవుతున్నారని దీనివల్ల సమాజంపై తీవ్రమైన దృశప్రచారం చూపుతుందన్నారు. కనుక మత్తుపదార్థాల కలిగి ఉన్న వాటిని విక్రయిస్తున్న లేదా వినియోగిస్తున్న వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారాన్ని ఇవ్వాలన్నారు.ముందుగా మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థులు అంగన్వాడీ కార్యకర్తలు రేషన్ డీలర్లు ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు రాజ్య లక్ష్మి, సుజాత,భాగ్యమ్మ,శశికళ,రాజ్యలక్ష్మి, స్వర్ణలత,విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రంథాలయ వారోత్సవాలలో వక్తృత్వ పోటీలు నిర్వహణ

మార్కాపురం, మేజర్‌న్యూస్: శాఖ గ్రంథాలయం మార్కాపురం నందు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా 5వ రోజున వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు డా.ఎం. శేషుకుమార్ సాధన కాలేజ్ లెక్చరర్ మరియు .ఎం.వి. సుబ్బారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ అధికారి జి.వి. శివారెడ్డి , అధ్యక్షత వహించారు.ఈ వక్తృత్వ పోటీల కార్యక్రమానికి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు మరియు ఓం సాయి



వికాస్ విద్యార్దులు పాల్గొన్నారు.ఈ వక్తృత్వ పోటీలలో జూనియర్స్ విభాగం నుంచి విజేతలు మొదటి విజేత గ్రీష్మ, రెండో విజేత తేజ హాసిని, మూడో విజేత షేక్ మహమ్మద్ సీనియర్ విభాగం నుంచి మొదటి విజేత కాసింబి, రెండవ విజేత భువన చంద్రారెడ్డి మూడో విజేత ప్రహన్న లు విజేతలుగా ఏయటం జరిగిందని విశ్రాంత గ్రంథ పాలకులు కార్యక్రమ ఇన్చార్జి డి.వి సుబ్బారెడ్డి తెలిపారు.

## నేడు రైతులకు రెండో విడత అన్నదాత సుఖీభవ నగదు జమ

టంగుటూరు, మేజర్‌న్యూస్: నేడు రైతులకు అన్నదాత సుఖీభవ రెండో విడత నగదు బ్యాంకు ఖాతాలలో జమ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద 5000 నగదు, పీఎం కిసాన్ 21వ విడత 2000 నగదు మొత్తం కలిసి రైతుల ఖాతాలో 7000 నగదు జమ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కొండేపి నియోజకవర్గ స్థాయిలో మర్రిపూడి మండలం నందు అన్నదాత సుఖీభవ నగదును రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా రైతుల ఖాతాలలో జమ చేయనట్లు తెలిపారు. మండలంలో అన్నదాత సుఖీభవ పథకం కింద 5456 లబ్ధిదారులకు 2. 73 కోట్లు పీఎం కిసాన్ కింద 4829 మంది లబ్ధిదారులకు 0. 97 కోట్లు మొత్తం కలిసి 3, 70 కోట్లు లబ్ధిదారుల ఖాతాలో జమ కాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమమునకు రైతుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి యుగంధర్ రెడ్డి తెలిపారు.

## భూసార పరీక్షలతో రైతులకు మేలు




దర్శి, మేజర్‌న్యూస్: భూసార పరీక్షలతో రైతులకు మేలని ఈ పరీక్షల వలన భూమిలోని లోపాలను గుర్తించి వాటిని సరిచేసుకొని అధిక దిగుబడిన పొందవచ్చునని మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు అన్నారు. రామచంద్రపురం గ్రామంలో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి కడియాల లలిత్ సాగర్ ఆదేశాలతోభూసార పరీక్ష ఫలితాల కార్డుపై అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఎ.డి. ఎ.కె.బాలాజీ నాయక్ అన్నదాత సుఖీభవ పి.యమ్. కిసాన్, ఈ పంట సోషల్ ఆడిట్, నేల ఆరోగ్యం వంటి అంశాల గురించి వివరించారు. డి.ఆర్.సి. వ్యవసాధికారి వి. వి. శేషమ్మ భూసార పరీక్షా ఫలితాల కార్డు, నేల ఆరోగ్యం గురించి వివరించి వీటి ఆధారంగా వివిధ పంటలలో ఎరువుల యాజ మాన్యం, సేంద్రియ మరియు జీవన ఎరువుల ప్రాముఖ్యత, వాటి వాడకం గురించి వివరించారు. మండల వ్యవసాయధికారి కె. రాధ వ్యవసాయ పథకాలు, ఈ పంట గురించి వివరించారు. తదుపరి దర్శి మండల రూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్నటువంటి వివిధ పథకాలను కూడా ఉపయోగపరచు కోవాలని అదేవిధంగా ప్రభుత్వం రేపు అందించబోతున్న అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ పథకమును గురించి రైతులకు వివరించడం జరిగింది. అనంతరం నేల ఆరోగ్యం, భూసార పరీక్షా విధానం, ఫలితాల వివరణ, సమస్యాత్మక భూములను బాగుంది చేయుట, జీవన ఎరువుల గురించిన కరదీపికలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎలు సుధాకర్ రైతులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: స్థానిక సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి 5వ రోజు విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ కోకో క్యారమ్స్ పాటల పోటీలో నిర్వహించినట్లు గ్రంథ పాలకులు బాదం విజయభాస్కర్ రెడ్డి తెలిపారు 41 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నట్లు అని తెలిపారు.



## అనుమతులు లేకుండా పొగాకు సాగు చేయరాదు



తాళ్ళురు, మేజర్‌న్యూస్: 2025 రబీ సీజనేశు పొగాకు సాగు చేయుటకు తప్పని సరిగా పొగాకు బోర్డు అనుమ తులు, ప్రైవేటు కంపెనీల వారి ఒప్పంద పత్రాలు తప్పని సరిగా ఉండాలని, అనుమతులు లేకుండా పొగాకు వేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయధికారి ప్రసాదరావు తెలిపారు.

## పేద ప్రజల పాలిట ఆపద్బాంధవుడు వంగవీటి

దర్శి, మేజర్‌న్యూస్: పేద ప్రజల పాలిట ఆపద్బాంధవుడు వంగవీటి మోహన్ రంగా అని, సామాజిక సమన్యాయం కావాలని అన్ని వర్గాల ప్రజలు సమానంగా ఉండాలని పరితపించే పేదల నాయకుడు రంగాఅని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. రంగా అంటే ఒక మెరుపు ఆయన చనిపోయి కొన్ని సంవత్సరాలు గడిచిన ప్రజల హృదయాలలో జరగని ముద్ర వేసుకున్నాడరన్నారు.



## నిప్పట్లపాడు మేజర్‌కు నీళ్లు రాక ఇబ్బందులు

- నారుమడులకు కూడా నీళ్లు లేని వైనం
- ఎండు ముఖం పడుతున్న వరి నారు మడులు

దర్శి, మేజర్‌న్యూస్: నిప్పట్లపాడు మేజర్ పరిధిలోని ఆయకట్టు భూములకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతోడ్యాములు నిండుకుండలా ఉన్నప్పటికీ సాగర్ కాలంలో నీరు రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ మేజర్ పరిధిలోని కొత్తపల్లి కొర్లమడుగు త్రిపుర సుందరి పురం పెద్ద ఉయ్యాలవాడ కృష్ణాపురం చిన్న ఉయ్యాలవాడ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ మేజర్ పరిధిలోని రైతులు కు వరి నారు నారుమడులకు నీరు అందక ఎండు ముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువకు పరదాలు తో అడ్డీలు వేసినప్పటికీ చుక్క నీరు రావడంలేదని రైతులు అంటున్నారు. మూడు సంవత్సరాల క్రితం కాలవలోనే డ్రాప్‌లకు దెబ్బతిన్నప్పటికీ గత వైసిపి ప్రభుత్వం కాలవ దుస్థితి గురించి పట్టించుకున్న పాపాన పోలేదని,దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి స్పందించి కాలువలకు సక్రమంగా నీరు విడుదల చేసేందుకు కృషి చేయాలని అదేవిధంగా దెబ్బతిన్న డ్రాప్‌లకు మరమ్మత్తులు చేయాలని ఆయకట్టు పరిధిలోని రైతులు కోరుతున్నారు.

## విశేషాలంకరణలో చంద్రమౌళీశ్వరస్వామి



సిఎస్‌పురం, మేజర్ న్యూస్: కార్తీక మాసం చివరివారం సందర్భంగా సోమవారం రాత్రి మండలకేంద్రమైన సిఎస్ పురంలోని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీ శ్వం స్వామి దేవస్థానంలో దేవ స్థానం అర్చకులు శ్రీకృష్ణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అభిషేకం పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.సాయంత్రం శ్రీకామాక్షి అమ్మవారికి చంద్రమౌళీశ్వరస్వామికి ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో విశేష అలంకరణ చేసి కుంకుమార్చన పూజలుచేసి కార్తీక సోమవారం సందర్భంగా కార్తీకదీపాలు వెలిగించి అమ్మవారు స్వామివార్లకు కార్తీక హారతులు ఇచ్చి నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో భక్తులు భారీగా పాల్గొని దేవస్థానం ఆవరణలో కార్తీకదీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణ భక్తజనసందడితో కోలాహలం నెలకొన్నది.